NE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
SHANMUKHAVELUGU
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 250
బుధవారం 23 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



కోస్తాకు రెడ్ ఎలర్ట్

పలుచోట్ల అత్యంత భారీ వర్షాలకు అవకాశం
వాయుగుండంగా బలపడిన అల్పపీడనం
24 గంటల్లో తీవ్ర వాయుగుండంగా రూపాంతరం
విశాఖ-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)

కోస్తాంధ్రకు వాతావరణశాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించింది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఈ నెల 23, 24 తేదీల్లో పలుచోట్ల అత్యంత భారీవర్షాలు కురవనున్నట్లు హెచ్చరించింది. 22న భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయి. తీరం పొడవునా 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీయనున్నాయని భారత వాతావరణశాఖ తెలిపింది. తూర్పు మధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా ▶2లో

డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

వైసీపీకి మంత్రి నారా లోకేశ్ సవాల్
ఎక్కడున్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరిక
తనపై కోపం ఉంటే నేరుగా తేల్చుకోవాలని సవాల్
డీఎస్సీ, ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై చర్చకు సిద్ధమని వెల్లడి
150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామన్న లోకేశ్
కార్యకర్తల కోసం ప్రమాద బీమా, రూ.175 కోట్ల సాయం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)

ఉపాధ్యాయులపై దాడికి పాల్పడిన వారిలో ఏ ఒక్కరినీ వదిలిపెట్టబోమని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏపీలోనే కాదు.. అండమాన్, ఆస్ట్రేలియాలో ఉన్నా పట్టుకొచ్చి జైల్లో వేస్తామని హెచ్చరించారు. తనపై కోపం ఉంటే నేరుగా తనతో తేల్చుకోవాలని అన్నారు. డేట్, టైమ్ ఫిక్స్ చేసుకుని మాట్లాడుకుందామని చెప్పారు. డీఎస్సీతో పాటు ఏపీపీఎస్సీ, కల్తీ మద్యంపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు.

చంద్రబాబుపై ఒక్క కేసైనా నిరూపించారా?

తమది నీతి, నిజాయతీలతో బతికిన కుటుంబమని లోకేశ్ అన్నారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 53 రోజులు జైలులో పెట్టారని చెప్పారు. ఆయనపై పెట్టిన ఒక్క కేసు కూడా నిలబడలేదని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే భయపడలేదని, ఇప్పుడు ఎందుకు భయపడతామని ప్రశ్నించారు. జగన్‌పై విమర్శలు చేస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

డీఎస్సీపై వైసీపీ 300 కేసులు

ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ ప్రకటించలేదని, ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని లోకేశ్ విమర్శించారు. బాబు తొలి సంతకం డీఎస్సీపైనే చేశారని తెలిపారు. దాన్ని ముందుకు సాగనీయకుండా వైసీపీ నాయకులు 300 కేసులు వేశారని చెప్పారు. 150 రోజుల్లో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశామని పేర్కొన్నారు. వారికి అమరావతిలో అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చామని అన్నారు.

జగన్‌పై లోకేశ్ తీవ్ర వ్యాఖ్యలు

అబద్ధానికి ప్యాంటు, షర్టు వేస్తే వచ్చే రూపమే జగన్ అంటూ లోకేశ్ వ్యాఖ్యానించారు. నిజం చెబితే తల వెయ్యి ముక్కలు అవుతుందనే శాపం ఆయనకు ఉందంటూ విమర్శించారు. 2019 ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఇప్పుడు వచ్చి డీఎస్సీలో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్నారని చెప్పారు.

టీడీపీకి సేవే లక్ష్యం


టీడీపీలో తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు విద్యార్థి వంటి అనుబంధ విభాగాలు ఉన్నాయని లోకేశ్ తెలిపారు. ప్రజలకు సేవ చేయడమే తమ నాయకత్వ లక్ష్యమని చెప్పారు. పరిటాల శ్రీరామ్ లాంటి యువ నాయకత్వం పార్టీలో ఉందన్నారు. వైసీపీ నాయకత్వానికి, టీడీపీ నాయకత్వానికి తేడాను ప్రజలు గమనించాలని కోరారు. ఎన్టీఆర్, చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణతోనే పార్టీ ముందుకు సాగుతోందన్నారు.

పార్టీ కార్యకర్తలకు ప్రాధాన్యం

కార్యకర్తే అధినేత నినాదాన్ని ఆచరణలో అమలు చేస్తున్నామని లోకేశ్ చెప్పారు. కార్యకర్తల త్యాగాలను చంద్రబాబు మరువరని అన్నారు. కార్యకర్తల కోసం

2

ఏపీ పట్టణాలకు కొత్త కళ..



రూ.11,359 కోట్ల భారీ అభివృద్ధి పనులకు శ్రీకారం

- రాష్ట్రవ్యాప్తంగా రూ.11,359 కోట్ల పట్టణ అభివృద్ధి పనులకు శ్రీకారం
- హెచ్‌పీఎం పద్ధతిలో తొలిసారిగా 123 మున్సిపాలిటీల్లో పనుల ప్రారంభం
- కుప్పం నుంచి లాంఛనంగా పనులను ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కుల నిర్మాణం లక్ష్యం
- శాంతిపురం వద్ద హంద్రీనీవా కాలువకు జలహారతి ఇవ్వనున్న ముఖ్యమంత్రి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పట్టణాల రూపురేఖలను సమూలంగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం ఒక బృహత్తర కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్‌ఏఎం) విధానంలో రూ.11,359 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం నుంచి లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని 26 జిల్లాల్లోని 106 నియోజకవర్గాల పరిధిలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో ఏకకాలంలో పనులు మొదలు కానున్నాయి. ఈ మెగా ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రూ.7,469 కోట్లు, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) పరిధిలో ప్రత్యేకంగా రూ.3,890 కోట్ల విలువైన పనులను చేపట్టనున్నారు. ఈ నిధులతో ప్రధానంగా మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా రోడ్ల నిర్మాణానికి రూ.4,656 కోట్లు, సెంట్రల్ మీడియన్ల ఏర్పాటుకు రూ.88 కోట్లు, కొత్త స్ట్రీట్ లైటింగ్ కోసం రూ.247 కోట్లు, పార్కుల అభివృద్ధికి రూ.509 కోట్లు కేటాయించారు. ఈ కార్యక్రమం పూర్తయితే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2,165 కిలోమీటర్ల రోడ్లు, 502 పార్కులు, 210 కిలోమీటర్ల సెంట్రల్ మీడియన్లు, 391 కిలోమీటర్ల ▶2లో

బొత్స రిటైర్మెంట్ పై యూటర్న్.. ఆ భయమే కారణమా?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)



వైసీపీ సీనియర్ నేత, మండలిలో విపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ రిటైర్మెంట్ వాయిదా నిర్ణయం విస్తృత చర్చకు దారితీస్తోంది. సుదీర్ఘ కాలంగా రాష్ట్ర రాజకీయాలలో కొనసాగుతున్న ఆయన వచ్చే ఎన్నికల్లో విశ్రాంతి తీసుకోవాలని భావిస్తున్నట్లు గతంలో ప్రచారం జరిగింది. ఇదే సమయంలో అనారోగ్య సమస్యలతో సతమతం అవుతుండటం, ఒకానొక దశలో విపక్ష పదవిని వదులుకోవాలని కుటుంబ సభ్యులు ఆయనపై ఒత్తిడి తెచ్చినట్లుగా పెద్దఎత్తున ప్రచారం జరిగింది. అయితే 2029 ఎన్నికల్లో తాను మళ్లీ పోటీచేస్తానని, ▶2లో

మీకు మీరే సర్టిఫికెట్లు ఇచ్చుకోవడం కాదు

డీఎస్సీపై సీబీఐ విచారణకు అంగీకరించండి
'ఎక్స్' వేదికగా సీఎం చంద్రబాబును డిమాండ్ చేసిన జగన్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)

'డీఎస్సీని పారదర్శకంగా చేశాం అంటూ మీరు, మీ కుమారుడు విద్యాశాఖ మంత్రి మీకు మీరే సర్టిఫికెట్లు ఇచ్చుకోవడం కాదు. ధైర్యం ఉంటే సీబీఐ విచారణకు అంగీకరించండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబును మాజీ సీఎం జగన్ సోమవారం 'ఎక్స్'లో డిమాండ్ చేశారు. 'ఎలాంటి తప్పూ జరగలేదని మీకు అంత నమ్మకం ఉంటే ఎందుకు విచారణకు వెనకాడుతున్నారు?' అని ప్రశ్నించారు. 'డీఎస్సీపై సీబీఐ విచారణ కోరుతూ వైకాపా నాయకులు విజయవాడలో ర్యాలీ చేస్తుంటే పోలీసులను



2

పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతామన్న ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుతో పాటు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు రూ.1,500 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి, సంక్షేమ ప్రాజెక్టులకు శంకుస్థాపనలు,



ప్రారంభోత్సవాలు చేశారు. పర్యటనలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని శ్రీ సీతారామస్వామి వారిని దర్శించుకుని, ఏకాదశి వ్రతాచరణ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాభివృద్ధికి కేటాయించిన రూ.90 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రథశాల, యాగశాల, కాలక్షేప మండపం, అన్నదాన

2

గురువులపై దాడి.. వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ఠ: పల్లా

ఉపాధ్యాయులపై దాడులు దుర్మార్గమన్న పల్లా శ్రీనివాసరావు
బాధ్యులను ఉపేక్షించొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి
డీఎస్సీపై దుష్ప్రచారంతో అభ్యర్థులను దెబ్బతీసే కుట్ర అని వ్యాఖ్య
స్పోర్ట్స్ కోటా టీచర్లపై ఆరోపణలు సరికాదన్న పల్లా
గురువులను అవమానించే రాజకీయాలు మానుకోవాలని హితవు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)



విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడటం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. విజయవాడలోని శాప్ కార్యాలయం వద్ద డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వైసీపీ చేపట్టిన ఆందోళన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతపై ఆయన స్పందించారు. పాఠాలు చెప్పే గురువులపై చేయిచేసుకోవడం హేయమని, బాధ్యులను ఉపేక్షించకూడదని అన్నారు. ఉపాధ్యాయులను అవమానించే రాజకీయాలు మానుకోవాలని సూచించారు. ▶2లో

గొడ్డలి పార్టీ తన వైఖరిని, 'రప్పా రప్పా' సంస్కృతిని బయటపెట్టుకుంది

టీచర్లపై వైసీపీ శ్రేణుల దాడిని ఖండిస్తున్నానన్న నిమ్మల రామానాయుడు
గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను రెచ్చగొట్టి దాడులు చేయించారని మండిపాటు
డీఎస్సీపై జగన్ ఉద్దేశపూర్వకంగానే అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని ఆగ్రహం



2

మొదటిపేజీ తరువాయి

కోస్తాకు రెడ్ ఎలర్ట్

కదులుతూ పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా ఏర్పడింది. సోమవారం రాత్రి ఒడిశాలోని పూరీ, గోపాల్‌పూర్ తీరాలకు 310 కిలోమీటర్లు, కళింగపట్నం తీరానికి 390 కి.మీ., విశాఖకు 470 కి.మీ. దూరంలో ఉంది. రాబోయే 24 గంటల్లో పశ్చిమమధ్య, వాయవ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండంగా బలోపేతం కానుంది. ఇది సెప్టెంబరు 23 రాత్రి, 24 తెల్లవారుజామున తీవ్ర వాయుగుండంగా విశాఖ-గోపాల్‌పూర్ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. సముద్రం అలజడిగా ఉంటుంది కాబట్టి ఈ నెల 22 నుంచి 26 వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకూడదని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో కుండపోత వర్షం కురవనుంది.

శంఖవరంలో 60 మి.మీ. వర్షపాతం

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిశాయి. సోమవారం రాత్రి 9 గంటల వరకు కాకినాడ జిల్లా శంఖవరంలో 60.75 మి.మీ. గరిష్ఠ వర్షపాతం నమోదైంది. ఎన్టీఆర్ జిల్లా నందలూరులో 52.5, కాకినాడ జిల్లా పెద్దాపురంలో 48.25, నంద్యాల జిల్లా గడివేములలో 45.5, ఎన్టీఆర్ జిల్లా కవ్వులూరులో 45.3, చిత్తూరు జిల్లా రామకుప్పంలో 41. మి.మీ. వర్షపాతం కురిసింది.

వంశధార, నాగావళి ప్రవాహాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి అనిత

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సోమవారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఒడిశాలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో వంశధార, నాగావళి నదుల ప్రవాహాలపై ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించారు. 'అత్యవసర సహాయచర్యలకు ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాల్ని సిద్ధంగా ఉంచాలి. రాష్ట్ర, జిల్లాస్థాయిలో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేయాలి. ముందస్తుగా నిత్యావసరాలు, వైద్యం, ఇతర సౌకర్యాలు సిద్ధం చేయాలి. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజల్ని పునరావాస కేంద్రాలకు తరలించాలి. వాగులు, ప్రమాదకర కాజ్‌వేల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలి. అక్కడ వాహనాలు, ప్రజల రాకపోకల్ని కట్టడి చేయాలి' అని సూచించారు.

పిఠాపురంలో రూ.1,500 కోట్ల అభివృద్ధి పండుగ

హాలు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం యు.కొత్తపల్లి మండలంలో రూ.9.59 కోట్లతో పునరుద్ధరించిన నాగులపల్లి సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని ప్రారంభించి, 52 ఆవాసాలలోని సుమారు 97 వేల మంది ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందుబాటులోకి తెచ్చారు. కొండేవారంలో ఇంటింటి కుళాయి కనెక్షన్లను స్వయంగా పరిశీలించారు. ఆర్ఆర్ బీహెచ్ఆర్ మైదానంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో పాల్గొన్న పవన్ కల్యాణ్, స్వయం సహాయక సంఘాలకు రూ.120 కోట్ల రుణాల చెక్కులు, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ ఇళ్ల పట్టాలు, మత్స్యకారులకు లైఫ్ జాకెట్లు, పదో తరగతి ప్రతిభావంతులకు ల్యాప్‌టాప్‌లను పంపిణీ చేశారు. పిఠాపురం పట్టణంలో శాశ్వత డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం, రూ.225 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, రూ.34 కోట్లతో దేవాలయాల పునరుద్ధరణ, రూ.323 కోట్లతో ఉప్పాడ తీర ప్రాంత రక్షణ గోడ వంటి కీలక ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులు పవన్ కల్యాణ్‌కు నాగలిని కానుకగా ఇచ్చి తమ కృతజ్ఞతలు తెలిపారు.

బొత్స రిటైర్మెంట్ పై యూటర్న్..
ఆ భయమే కారణమా?

తన సొంత నియోజకవర్గం చీపురుపల్లి నుంచి బరిలో ఉంటానని బొత్స రెండు రోజుల క్రితం ప్రకటించడంతో రిటైర్మెంట్ ప్రచారానికి తెరపడింది. నిజానికి బొత్స స్థానంలో ఆయన వారసులు బరిలోకి దిగుతారని చాలాకాలంగా నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. బొత్స కూతురు అనూష, కుమారుడు సందీప్ కూడా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ తమ రాజకీయ ఆరంగేట్రంపై సంకేతాలు ఇచ్చారు. అయితే అనూహ్యంగా తానే రంగంలో ఉంటానని బొత్స చేసిన ప్రకటన రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

2029 ఎన్నికల్లో చీపురుపల్లి నుంచి మళ్లీ పోటీ చేస్తానని బొత్స చేసిన ప్రకటన వెనుక పక్కా రాజకీయ వ్యూహం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. ముఖ్యంగా కేడర్ ను కాపాడుకునేందుకే ఆయన ఈ ప్రకటన చేశారని విశ్లేషిస్తున్నారు. వాస్తవానికి బొత్స 2024 ఎన్నికల ముందే ప్రత్యక్ష ఎన్నికల నుంచి తప్పుకోవాలని ఆలోచన చేశారని చెబుతున్నారు. పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యసభకు వెళ్లాలని భావించారని అంటున్నారు. అయితే ఇది జరగకపోగా, 2024 ఎన్నికల్లో పార్టీ అధిష్టానం ఒత్తిడితో బొత్స పోటీ చేయాల్సివచ్చిందని అంటున్నారు. ఇక ఆ ఎన్నికల్లో బొత్సతోపాటు పార్టీ ఓడిపోయినా, సీనియర్ గా ఆయన సేవలు అవసరం అని భావించి విశాఖ స్థానిక ఎన్నికల ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిందని చెబుతున్నారు.

ఇక ఎమ్మెల్సీగా, మండలిలో విపక్ష నేతగా కొనసాగుతున్న బొత్స వయసు రీత్యా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని 2029 ఎన్నికల్లో తన వారసులను పోటీకి నిలపాలని భావించారని చెబుతున్నారు. చీపురుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూతురు అనూష, విజయనగరం ఎంపీగా కుమారుడు సందీప్ ను రంగంలో దింపాలని ప్లాన్ చేశారని అంటున్నారు. అయితే ఆ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్లకు పైగా సమయం ఉన్నందున ముందుగా ఎన్నికల రాజకీయాలపై అవగాహన కోసం కుమార్తెను విజయనగరం జడ్పీ చైర్ పర్సన్ అభ్యర్థిగా ప్రకటించి చీపురుపల్లి నియోజకవర్గం పరిధిలో ఎక్కడో ఒక చోట నుంచి జడ్పీటీసీగా పోటీచేయించాలని భావించారని చెబుతున్నారు.

అయితే ఈ వ్యూహం బెడిసికొట్టడంతో సొంత కుటుంబంలోనే బొత్సపై తిరుగుబాటు వచ్చిందని చెబుతున్నారు. ఇదే సమయంలో బొత్స రిటైర్మెంటు తీసుకుంటే తమ పరిస్థితి ఏంటి? అని కార్యకర్తలు, క్షేత్రస్థాయి నాయకులు తర్జనభర్జనకు గురవుతున్నారని చెబుతున్నారు. తమ నాయకుడు అందుబాటులో లేకపోవడం, ఆయన తరఫున ఇన్నాళ్లు పనిచేసిన జడ్పీ చైర్మన్ చిన్నశ్రీను టీడీపీలో చేరడంతో తమకు భరోసా ఇచ్చిన నేత ఉండరని కార్యకర్తలు దిగులు చెందుతున్నారని చెబుతున్నారు. దీంతో పలువురు చిన్నశ్రీనుతో టచ్ లోకి వెళ్లినట్లు బొత్సకు సమాచారం అందిందని అంటున్నారు. ఇదే జరిగితే పార్టీతోపాటు తనకు వ్యక్తిగతంగా నష్టమని భావించిన బొత్స పునరాలోచనలో పడినట్లు చెబుతున్నారు. అందుకే 2029 ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలనే ఆలోచనను విరమించుకున్నారని అంటున్నారు. మరో ఐదేళ్లు తాను రాజకీయంగా క్రియాశీలంగా ఉంటానని కార్యకర్తలకు నమ్మకం కలిగించడం ద్వారా చిన్నశ్రీను వెంట ఏ ఒక్కరూ పార్టీ మారే పరిస్థితి లేకుండా అడ్డుకోవచ్చని బొత్స ప్లాన్ చేసినట్లు చెబుతున్నారు. దీంతోనే రిటైర్మెంట్ ప్రకటనపై యూటర్న్ తీసుకున్నారని విశ్లేషిస్తున్నారు.

గురువులపై దాడి..
వైసీపీ దుర్మార్గానికి పరాకాష్ఠ: పల్లా

ఉపాధ్యాయులు అంటే గౌరవం లేని వైసీపీ నేతలు ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానించడంతో పాటు దాడులకు దిగారని పల్లా విమర్శించారు. క్రీడల్లో ప్రతిభ చాటి పతకాలు సాధించి, కష్టపడి చదివి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన వారిపై అనుమానాలు రేకెత్తించడం సరికాదన్నారు. స్పోర్ట్స్ కోటా టీచర్లు తమ వద్ద ఉన్న ధ్రువపత్రాలు, పతకాలు నిజమైనవేనని వెల్లడించినా రాజకీయ రాద్ధాంతం చేయడం దేనికని ప్రశ్నించారు.ఉపాధ్యాయ వృత్తి సాధారణ ఉద్యోగం కాదని పల్లా అన్నారు. ఒక టీచర్ వెనుక ఎన్నో సంవత్సరాల కఠోర శ్రమ, చదువు, పోటీ, కుటుంబం ఆశలు ఉంటాయని చెప్పారు. విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే మార్గదర్శకులుగా గురువులు నిలుస్తారని పేర్కొన్నారు. అలాంటి ఉపాధ్యాయులను రోడ్లపైకి లాగి అవమానించడం, దాడులకు పాల్పడటం సరికాదన్నారు.డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలు రాజకీయ రాద్ధాంతంగా మారాయని పల్లా అన్నారు. జగన్‌రెడ్డికి విద్యారంగంపై, ఉపాధ్యాయులపై గౌరవం లేదని విమర్శించారు. కరోనా సమయంలో ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన తీరును ఆయన ప్రస్తావించారు. డీఎస్సీపై ఆరోపణలు ఉంటే ఆధారాలతో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం డీఎస్సీ ద్వారా 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి యువతకు ఉద్యోగ భరోసా కల్పించిందని పల్లా తెలిపారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో విద్యారంగంలో సంస్కరణలు చేపడుతున్నామని చెప్పారు. రాజకీయ జోక్యానికి తావులేకుండా పాఠశాలలను అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, ఉపాధ్యాయుల సంక్షేమం, యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గురువులపై దాడి చేసిన వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పల్లా కోరారు. ఇలాంటి ఘటనలను ఉపేక్షించకూడదని స్పష్టం చేశారు. ఉపాధ్యాయులను కించపరిచే రాజకీయాలు మానుకోవాలని జగన్‌రెడ్డికి హితవు పలికారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా విద్య, ఉద్యోగ రంగాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు కొనసాగుతాయని తెలిపారు.

మీకు మీరే సర్టిఫికెట్లు ఇచ్చుకోవడం కాదు

పెట్టి లాఠీలతో కొట్టించారు. టీచర్ల ముసుగులో మీ వాళ్లతో దాడి చేయించారు. డీఎస్సీలో తప్పు చేశారు కాబట్టే సమాధానాలు చెప్పలేక ఇలా దిగజారిపోయి వ్యవహరిస్తున్నారు' అని విమర్శించారు. 'మీరు పెట్టించిన ఫేక్ ధర్నాలతో డీఎస్సీ ఉద్యోగార్థులకు విశ్వాసం తిరిగి రాదు, సీబీఐతో నిష్పాక్షిక విచారణ జరిపిస్తేనే వారికి విశ్వాసం వస్తుంది' అని పేర్కొన్నారు.

గొడ్డలి పార్టీ తన వైఖరిని, 'రప్పా రప్పా' సంస్కృతిని బయటపెట్టుకుంది

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 22)

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ... విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై వైసీపీ జరిపిన భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ప్రతిపక్ష పార్టీ మళ్లీ తన 'గొడ్డలి పార్టీ' వైఖరిని, 'రప్పా రప్పా' సంస్కృతిని బయటపెట్టుకుందని ధ్వజమెత్తారు. సమాజంలో అత్యున్నత గౌరవం పొందాల్సిన ఉపాధ్యాయులపై గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను, రౌడీ మూకలను రెచ్చగొట్టి దాడులు చేయించడం అత్యంత హేయమైన చర్య అని మండిపడ్డారు.ప్రకాశం, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాల నుంచి రౌడీలను విజయవాడకు తెప్పించి, కష్టపడి ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేసేలా దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. దేశ సరిహద్దుల్లో సైనికుడిగా సేవలు అందించి, స్పోర్ట్స్ కోటా కింద పారదర్శకంగా టీచర్ ఉద్యోగం సాధించిన వ్యక్తిపై కూడా వైసీపీ శ్రేణులు దౌర్జన్యానికి పాల్పడటం తీవ్ర విచారకరమన్నారు. మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన క్రీడాకారులను 'ఫేక్' అని నిందిస్తూ, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 నియామకాల అక్రమాలపై నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే జగన్ మెగా డీఎస్సీపై ఉద్దేశపూర్వకంగా అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని ఆరోపించారు.

డేట్, టైమ్ ఫిక్స్ చేసుకొని మాట్లాడుకుందాం..

ప్రమాద బీమా తీసుకొచ్చామని తెలిపారు. రూ.175 కోట్లు కార్యకర్తలకు అందించి ఆదుకున్నామని చెప్పారు. కార్యకర్తల ఆరోగ్యాన్ని చూసుకునే బాధ్యత తనదేనని పేర్కొన్నారు.

పనిచేస్తే పదవులు వస్తాయి

పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే వారిని గుర్తిస్తామని లోకేశ్ తెలిపారు. కార్యకర్తలు తాము చేస్తున్న కార్యక్రమాలను మై టీడీపీ యాప్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. ప్రజల చుట్టూ తిరిగితే పదవులు వెదుక్కుంటూ వస్తాయని అన్నారు. పనిచేయకుండా పదవులు రావాలంటే కుదరదని స్పష్టం చేశారు. పార్టీ ఇచ్చే ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం

కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తూ వెళ్తోందని లోకేశ్ చెప్పారు. అప్పర్ పెన్నార్ రైతులకు పరిహారం అందజేస్తామని తెలిపారు. ఇరిగేషన్ మంత్రితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని అన్నారు. రాప్తాడు ప్రాంతానికి పరిశ్రమలు, ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందన్నారు. పెట్టుబడులు తీసుకురావడంలో స్థానిక నాయకత్వానికి కూడా బాధ్యత ఉందని చెప్పారు.

అనంతపురంలో సేవాభావం

అనంతపురం జిల్లాలో సేవాభావం ఉందని లోకేశ్ అన్నారు. లేపాక్షి, నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయం, ప్రశాంతి నిలయం ఉన్న నేలగా అనంతపురాన్ని ప్రస్తావించారు. ఆర్‌డీటీ దశాబ్దాలుగా ప్రజలకు సేవలు అందిస్తోందన్నారు. సేవ చేయాలనే భావన తమలో ఉందని చెప్పారు. అందుకే ఎన్టీఆర్ అనంతపురం జిల్లాను సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు.

పరిటాల కుటుంబంతో అనుబంధం

పరిటాల కుటుంబంతో తమ కుటుంబానికి దశాబ్దాల అనుబంధం ఉందని లోకేశ్ తెలిపారు. అన్యాయం జరిగిన చోట ఎదురొడ్డి నిలబడటం ఇరు కుటుంబాల ధ్యేయమని చెప్పారు. భూస్వాములతో పోరాడి నిరుపేదలకు భూమి పంచారని పరిటాల శ్రీరాములయ్యను గుర్తుచేశారు. పరిటాల రవీంద్ర ఫ్యాక్షన్‌కు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. ఉమ్మడి అనంతపురంలో పలువురు కార్యకర్తలను కోల్పోయామని తెలిపారు.

రాప్తాడులో కార్యకర్తలకు అండగా

2019 నుంచి 2024 వరకు రాప్తాడులో టీడీపీ కేడర్‌ను ఇబ్బంది పెట్టారని లోకేశ్ ఆరోపించారు. తప్పుడు కేసులు బనాయించారని చెప్పారు. తనపై 23 కేసులు పెట్టారని తెలిపారు. పార్టీ కేడర్‌పై పెట్టిన తప్పుడు కేసులను తొలగించే బాధ్యత తనదేనన్నారు. ఇప్పటికే 80 శాతం తప్పుడు కేసులు తొలగించామని చెప్పారు.

ఏపీ పట్టణాలకు కొత్త కళ..

మేర స్ట్రీట్ లైటింగ్, 300 కిలోమీటర్ల సీవరేజ్ డ్రైనేజీ వ్యవస్థ అందుబాటులోకి వస్తాయి.పట్టణ స్థానిక సంస్థలపై ఒకేసారి ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పనులను హెచ్ఏఎం పద్ధతిలో అమలు చేస్తోంది. ఈ విధానంలో కాంట్రాక్టర్లు తమ సొంత నిధులతో పనులు పూర్తిచేయగా, ప్రభుత్వం వారికి వార్షిక వాయిదాల రూపంలో చెల్లింపులు చేస్తుంది. కుప్పంలో పనులు ప్రారంభించిన తర్వాత సీఎం చంద్రబాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎమ్మెల్యేలు, మునిసిపల్ శాఖ అధికారులతో మాట్లాడి దిశానిర్దేశం చేయనున్నారు.ఈ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీనీవా కాలువను సందర్శించి కృష్ణా జలాలకు సీఎం జలహారతి ఇవ్వనున్నారు. అనంతరం ఈసీ పౌల్ట్రీ షెడ్ కార్యక్రమం కింద ఎంపికైన కొందరు లబ్ధిదారులతో ముచ్చటించి, మధ్యాహ్నం పార్టీ కేడర్‌తో జరిగే సమావేశంలో పాల్గొననున్నారు.


మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 22)

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ కొండా బత్తిన మాధవరావు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వాలని కోరారు. తాసిల్దార్ వి పుల్లారావు మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు గ్రామంలో ఉన్న ప్రజలు తమ సమస్యలను వినతి పత్రం ద్వారా అందజేసినట్లయితే వారి సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఏపీవో సుధాకర బాబు, ఏపీఎం శ్రీనివాసరావు, పశు వైద్య అధికారి శివరామకృష్ణ, వ్యవసాయ అధికారి రాము, తదితరులు తమ శాఖల పనితీరును వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్ బాబు, పిఎసిఎస్ చైర్ పర్సన్ మన్యం రమణయ్య, వడ్డే మాల్యాద్రి, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

చిన్నపల్లెపాలెం మహాగణపతి బొమ్మ వద్ద పూజలు నిర్వహించిన జాలిరెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 22)

చిన్న పల్లెపాలెంలో మాజీ సర్పంచ్ కొక్కిలగడ్డ వెంకట కృష్ణారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన మహాగణపతి బొమ్మ వద్ద జరిగిన పూజలో వైయస్సార్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి పాల్గొని ఆ మహాగణపతి ఆశీస్సులను అందుకున్నారు. బొమ్మను ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఆ మహాగణపతి ఆశీస్సులు కరుణ కటాక్షాలు కలగాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పందలపు సుందరమ్మ, మాజీ సర్పంచ్ కొక్కిలగడ్డ వెంకటకృష్ణారావు, అధ్యక్షులు రామాల కృష్ణారెడ్డి, పీతా రామకృష్ణ, వల్లభుని బ్రహ్మేశ్వరరావు, నలపరెడ్డి సుధాకర్ రెడ్డి, బొమ్మిరెడ్డి శరభారెడ్డి, ద్వారం లక్ష్మీనారాయణరెడ్డి, గొల్లపోతు నాంచార్లు, కరేటి కోటేశ్వరరావు, కొక్కిలగడ్డ అంకయ్య, చిట్టా మహేందర్ రెడ్డి, నిర్వాహకులు కొక్కిలగడ్డ బ్రహ్మయ్య, వల్లభుని సదానందం పాల్గొన్నారు.



కరేడు సెక్టార్ అంగన్వాడి కేంద్రాల్లో పోషణ మహా కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 22)

మండలంలోని కరేడు సెక్టార్‌లో గల ఇందిరానగర్, సినిగేవారిపాలెం అంగన్వాడి కేంద్రాలలో సిడిపిఓ డి మాధవిలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 5 థీమ్స్‌గా ఉన్నవి. ప్రతి వారం ఒక్కొక్క థీమ్ పైన కార్యక్రమం జరపాలన్నారు. అంగన్వాడి కేంద్రంలో తాజాగా వేడిగా భోజనం అనే అంశం పైన, వారాంతర భోజన క్యాలెండర్, పోషణ విలువలు కలిగిన మునగాకుతో వంటలు, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను కచ్చితంగా అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషక ఆహార విలువల గురించి ప్రతి ఒక్క తల్లి అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ అందుబాటులో ఉండి వారి అభివృద్ధి ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, గర్భవతులు, బాలింతలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

23.09.26 బుధవారం

దివ్యాంగులకు చేయూత.. పేదలకు భరోసా

31 మందికి ఉచిత ట్రై స్కూటీలు

119 మందికి సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ చెక్కులు

పంపిణీ చేసిన విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టంబర్ 22)

దివ్యాంగులు స్వావలంబన సాధించేలా చేయూతనివ్వడంతో పాటు ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం మేదరమెట్లలో నిర్వహించిన కార్యక్రమంలో 31 మంది ▶5లో

గత వైసీపీ ఐదేళ్ల ప్రభుత్వంలో ఒక్క డిఎస్సీ కూడా ప్రకటించలేదు

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 22)

గత ఐదు సంవత్సరాలు కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు. మంగళవారం జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలులో భాగంగా డీఎస్సీని ప్రకటించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. డీఎస్సీలో అవకతలు జరిగాయని, కోర్టుకు వెళ్లారని కోర్టుకు అన్ని వివరాలను తెలియజేశామని తెలిపారు. గత ప్రభుత్వం దొంగ ప్రభుత్వం, అన్ని దొంగ మాటలు చెప్పారన్నారు. వాళ్ళు చెప్పే మాటలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టుగా ఉందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో డీఎస్సీని ప్రకటించి అందజేశామని అయితే క్రీడాకారుల ఎంపిక కోటాలో అవినీతి జరిగిందన్నారు. సోమవారం మంగళగిరి కార్యాలయం పై విజయవాడలో దాడి చేసి కొంత మంది ఉద్యోగులను కొట్టడం జరిగిందని సభ్య సమాజం తలదించుకునేదిగా ఉందన్నారు. దాడి ఘటనను చాలా సీరియస్‌గా తీసుకున్నామని ప్రభుత్వం వారి పై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు.

మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి వైసీపీ సై ఓసి అయితే ఇద్దరు పోటీకి రెడీ

– బిసి అయితే నలుగురు పోటీకి సిద్ధం – ఎస్సీ అయినా ఐదుగురు పోటీకి రెడీ



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టంబర్ 22)

స్థానిక సంస్థల ఎన్నికల సంగ్రామం మొదలైనట్లుగా ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. ఎప్పుడు నోటిఫికేషన్ ఇచ్చినా ఎన్నికల ప్రక్రియకు రెఢీగా ఉంది. అధికార టిడిపి ఎన్నికలు రానుండడంతో కనిగిరి మున్సిపాల్టీలో మళ్ళీ రూ.25 కోట్లతో పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా స్థానిక సంస్థల్లో ▶5లో

అమరావతి నిలబడాలి.. పోలవరం పూర్తవాలి..



(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 22)

మాకు పదవులు ముఖ్యం కాదు.. రాష్ట్ర ప్రజల భవిష్యత్తే ముఖ్యం. అమరావతి నిలబడాలి.. పోలవరం పూర్తవాలి.. వెలిగొండ ఫలాలు ఈ ప్రాంత ప్రజలకు అందాలి.. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి.. మన యువతకు ఉద్యోగాలు రావాలి.. రైతు బాగుండాలి.. ఇదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పెద్దకండ్లగుంట గ్రామంలో మాజీ సీఎం ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ

యువతకు ఉద్యోగాలు రావాలి

వైసీపీలా గాలికి పుట్టిన పార్టీ కాదు

తెదేపా ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ

అభివృద్ధిని అడ్డుకున్నవారే ఇప్పుడు నీతులు చెబుతారా?

పోలవరం, వెలిగొండ, అమరావతిని పరుగులు పెట్టిస్తున్నాం

యువతకు ఉద్యోగాలు ఇస్తుంటే రాజకీయ రాద్ధాంతం ఎందుకు?

మద్యం వ్యవహారం నుంచి గ్రూప్ 1 వరకు వచ్చిన ఆరోపణలకు వైసీపీ సమాధానం చెప్పాలి

ఎన్టీఆర్ ఆశయాలే స్ఫూర్తి..

కార్యకర్తల పోరాటమే టీడీపీ బలం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గత ఐదేళ్లలో వెనుకబడిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందన్నారు. పోలవరం, వెలిగొండ వంటి సాగునీటి ప్రాజెక్టులతో పాటు అమరావతి నిర్మాణం, పరిశ్రమలు, పెట్టుబడులు, (తరువాయి 4లో...)

పామూరు టిడిపిలో గ్రూపుల పోరు

యాదాల సాయి వర్సెస్ పాత టిడిపి నాయకులు

ఎవరి దారి వారిదేనా?

సర్పంచ్ పదవి కోసం పోటా పోటీ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టంబర్ 22)

పామూరు టీడీపీ గ్రూపుల పోరుతో సతమతమవుతుంది. టిడిపి పార్టీలో నాయకుల మధ్య కొద్దిపాటి అంతర్గత విభేదాలు ఉన్నా మాజీ ఉప సర్పంచ్ యాదాల సాయి కిరణ్ టిడిపి కండువా కప్పుకోవడంతో పామూరు టీడీపీ లో విభేదాలు వీధికెక్కాయి. గత పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ పదవి ఎస్టీలకు రిజర్వు కావడంతో యాదాల సాయి వైసీపీ తరుపున అభ్యర్థిని గెలిపించుకుని (తరువాయి 4లో...)

సహకార రంగానికి పూర్వ వైభవం తేవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఆధునిక సాంకేతికతతో పారదర్శక సేవలు

డిజిటలైజేషన్‌తో బ్యాంకుల్లో అక్రమాలకు చరమగీతం

గత ప్రభుత్వ విచ్చలవిడి దోపిడీ పై క్రిమినల్ విచారణ

ప్రజల సొమ్ము వంద శాతం రికవరీ చేస్తాం

ఎల్‌నినో ప్రభావంతో తీవ్ర కరువు పరిస్థితులు

ఒకటో తేదీ నాటికి కరువు మండలాల ప్రకటన

బ్యాంకుల ద్వారా రైతాంగానికి పూర్తిస్థాయి సాయం

ఒంగోలులో ఆధునీకరించిన పిడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయం ప్రారంభం

రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 22)

రైతాంగానికి నిరంతరం అండగా నిలవడంతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టి చేయడంలో సహకార బ్యాంకులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు (తరువాయి 4లో...)

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాసం

నిర్వాసితుల ఫిర్యాదుల పరిష్కారానికి పక్కా చర్యలు

ప్రత్యేక పరిశీలన బృందాల ఏర్పాటు

పారదర్శకంగా, గడువులోగా విచారణ పూర్తికి కార్యాచరణ

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 22)

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ముంపు గ్రామాల నిర్వాసిత కుటుంబాలు సమర్పించిన ఆర్ అండ్ ఆర్ ఫిర్యాదులు, వినతులను అత్యంత పారదర్శకంగా, పక్కాగా పరిశీలించి వేగంగా పరిష్కరించడమే జిల్లా యంత్రాంగం యొక్క ముఖ్య ఉద్దేశమని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయసునీత స్పష్టం చేశారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ▶4లో

సహకార రంగానికి పూర్వ వైభవం తేవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం









స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలులో సర్వాంగ సుందరంగా ఆధునీకరించిన జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ప్రధాన కార్యాలయాన్ని మంగళవారం ఆయన, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రాజమండ్రి గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఒంగోలు, కనిగిరి ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కె సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుచిత్ర, ఏపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, బ్యాంకు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గతంలో కొందరు సహకార వ్యవస్థ మనుగడను వ్యతిరేకించినప్పటికీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్‌కు అనుగుణంగా మొత్తం సహకార వ్యవస్థను ఆన్‌లైన్ పరిధిలోకి తీసుకురావడం ఒక శుభపరిణామమని తెలిపారు. వాణిజ్య బ్యాంకులకు ఏమాత్రం తీసిపోని విధంగా కో-ఆపరేటివ్ బ్యాంకులను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయడం ద్వారా పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని, ఇది వ్యవసాయ, సహకార రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం సహకార రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసి వ్యవస్థను నిర్వీర్యం చేసిందని మంత్రి అన్నారు. కనీసం ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు కూడా నిర్వహించకుండా, త్రిసభ్య కమిటీలతో కాలయాపన చేస్తూ కింద ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి మొదలుకొని జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు ఒక లెక్క, పద్ధతి లేకుండా విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ముఖ్యంగా గుంటూరు, విజయవాడ సహకార బ్యాంకుల్లో జరిగిన తీవ్ర అవినీతిపై ఇప్పటికే లోతైన విచారణ జరిపిస్తున్నామని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజలు, రైతులు దాచుకున్న ప్రతి రూపాయిని రికవరీ చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటోందని హామీ ఇచ్చారు. ఆర్థికంగా బలహీనపడిన కొన్ని సహకార బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, వాటిని నష్టాల నుండి గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయిలో ఆర్థిక, పరిపాలనా సహాయ సహకారాలు అందించి ముందుకు నడిపిస్తామని మంత్రి ప్రకటించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి రైతాంగం తీవ్ర కరువును ఎదుర్కొంటోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కరువు పీడిత ప్రాంతాలలో పరిస్థితిపై అన్ని జిల్లాల నుంచి సమగ్ర నివేదికలు తెప్పించుకుంటున్నామని, వచ్చే నెల 1వ తేదీ నాటికి కరువు ప్రాంతాలు, కరువు మండలాలను అధికారికంగా ప్రకటిస్తామని చెప్పారు. బాధితులైన రైతులకు సహకార బ్యాంకులు లేదా కమర్షియల్ బ్యాంకుల ద్వారా ఏ విధంగా ఆర్థిక సాయం అందించాలనే దానిపై స్పష్టమైన ప్రణాళికతో ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో సహకార రంగానికి ఎనలేని సేవలు అందించిన దివంగత దామచర్ల ఆంజనేయులు వర్ధంతి రోజే ఈ ఆధునీకరించిన పిడిసిసి బ్యాంకు కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా ఆనందదాయకమైన శుభపరిణామమని మంత్రి పేర్కొన్నారు. గతంలో ఆయన ఈ బ్యాంకు అధ్యక్షులుగా అందించిన మహోన్నత సేవలకు గుర్తుగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని, ఆధునిక సాంకేతికతతో అందుబాటులోకి వచ్చిన ఈ సహకార బ్యాంకింగ్ సేవలను రైతాంగం, గ్రామీణ ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అమరావతి నిలబడాలి.. పోలవరం పూర్తవాలి..







యువతకు ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రాష్ట్ర పునర్నిర్మాణమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎవరో ఒక వ్యక్తి కోసం, అధికారం కోసం పుట్టిన పార్టీ కాదని.. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ స్థాపించిన ప్రజా ఉద్యమమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 44 ఏళ్లుగా ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు 19వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, ఉగ్ర నరసింహారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ముత్తుముల అశోక్‌రెడ్డి, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టీడీపీ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి రాకముందు గ్రామీణ ప్రాంతాల్లో కనీస మౌలిక వసతుల కోసం ప్రజలు ఇబ్బందులు పడేవారని, ఎన్టీఆర్ పాలనతో సంక్షేమం, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధికి కొత్త దిశ ఏర్పడిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని అంతం చేస్తామని గతంలో చాలామంది కలలు కన్నారు. కానీ టీడీపీ ఎవరి వ్యక్తిగత ప్రయోజనాల కోసం పుట్టిన పార్టీ కాదు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవం నుంచి నిర్మించిన పార్టీ. గత ఐదేళ్లపాటు కేసులు, రాజకీయ ఒత్తిళ్లు ఎదురైనా కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పు కార్యకర్తల పోరాటానికి దక్కిన గౌరవం అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

ఆగిపోయిన రాష్ట్రాన్ని మళ్లీ పట్టాలెక్కిస్తున్నాం

2019-24 మధ్య రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ వ్యవస్థలు, కీలక ప్రాజెక్టుల విషయంలో జరిగిన పరిణామాలపై గత ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి శాఖను సమీక్షిస్తే అనేక ఆర్థిక, పరిపాలనా సమస్యలు ఎదురయ్యాయని పేర్కొన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నిలబెట్టడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

పోలవరం నుంచి అమరావతి వరకు..

అభివృద్ధే సమాధానం : పోలవరం ఆంధ్రప్రదేశ్ జీవనాడి. దానిని పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అమరావతి నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి. వెలిగొండ విషయంలో ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే దిశగా కీలక అడుగు పడింది. విమర్శలకు మా సమాధానం మాటల్లో కాదు.. కళ్లముందు కనిపించే అభివృద్ధిలో ఉంటుంది అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వెలిగొండ ప్రాజెక్టును శంకుస్థాపన చేసిన చంద్రబాబు నాయుడు చేతుల మీదుగానే ఇటీవల ప్రారంభించుకోవడం ప్రకాశం ప్రాంత చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ఘట్టమన్నారు.

యువతకు ఉద్యోగాలు వస్తుంటే బాధ ఎందుకు?

డిఎస్సీ నియామకాల పై ప్రస్తుతం చేస్తున్న విమర్శలకు గత పాలకులు ముందుగా తమ ఐదేళ్ల రికార్డును ప్రజల ముందు ఉంచాలని అన్నారు. ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియపై అభ్యంతరాలుంటే సరైన సమయంలో చట్టపరంగా ప్రశ్నించాలి. ఉద్యోగాలు సాధించి యువత విధుల్లో చేరిన తర్వాత వారినే వివాదాల్లోకి లాగడం వల్ల ఎవరికి ప్రయోజనం? ఉద్యోగం కోసం ఏళ్ల తరబడి ఎదురుచూసిన యువతకు సమాధానం ఎవరు చెబుతారు? అని ప్రశ్నించారు. మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్య, ఐటీ, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై ప్రభుత్వం దృష్టిపెట్టిందని చెప్పారు. వ్యక్తిగత పోలికలు, రాజకీయ విమర్శలకంటే రాష్ట్రానికి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి, యువతకు ఎన్ని అవకాశాలు ఏర్పడ్డాయన్నదే ముఖ్యమన్నారు.

గ్రూప్ 1లో బయటపడిన విధానపరమైన లోపాలకు జవాబు చెప్పాలి

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపిపిఎస్‌సి గ్రూప్ 1 మెయిన్స్ మూల్యాంకన ప్రక్రియ పై సిట్ విచారణలో పలు విధానపరమైన లోపాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం రాజకీయ బాధ్యతపై సమాధానం చెప్పాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. మూల్యాంకన ప్రక్రియ, జవాబు పత్రాలను ప్రైవేటు ప్రదేశంలో ఉంచడం, అనధికార వ్యక్తుల పాత్రకు సంబంధించిన అంశాలు తీవ్ర చర్చకు దారితీశాయని పేర్కొన్నారు. అయితే ఈ వ్యవహారం ప్రస్తుతం న్యాయస్థానం పరిధిలో ఉందని, అంతిమంగా న్యాయస్థానం వెల్లడించే అంశాలే నిర్ణాయకమని అన్నారు. ఉద్యోగాల కోసం సంవత్సరాల తరబడి చదివే నిరుద్యోగ యువతకు పరీక్షా వ్యవస్థపై నమ్మకం ఉండాలి. ఆ నమ్మకాన్ని దెబ్బతీసే పరిస్థితులు ఎందుకు వచ్చాయో అప్పటి పాలకులు ప్రజలకు చెప్పాలి అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

మద్యపాన నిషేధం హామీ ఏమైంది?

ఎన్నికల ముందు దశలవారీ మద్యపాన నిషేధం గురించి మాట్లాడిన వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన మద్యం విధానంపై ఇప్పుడు తీవ్ర ఆరోపణలు, దర్యాప్తులు కొనసాగుతున్నాయని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మద్యం పాలసీ, సరఫరా, రవాణా టెండర్లు, నగదు లావాదేవీలకు సంబంధించిన ఆరోపణలపై సిట్, ఈడి దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో వాటిపై వైసీపీ ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో లిక్కర్ దందా మామూలుగా జరగలేదని దేశంలోని లిక్కర్ స్కాం అతిపెద్దదని అన్నారు. సుమారు 3600 కోట్ల రూపాయల స్కాం జరిగినట్టు దర్యాప్తు సంస్థల విచారణలో తేలింది. వీటన్నిటికీ ప్రధాన సూత్రధారుడు జగన్ అని అన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని ఓట్లు అడిగారు. ఐదేళ్ల తర్వాత మద్యం వ్యవహారాలపై వేల కోట్ల రూపాయలకు సంబంధించిన ఆరోపణలు ఎందుకు ఎదుర్కోవాల్సి వచ్చింది? దర్యాప్తు సంస్థలు పరిశీలిస్తున్న అంశాలకు రాజకీయ విమర్శలతో కాకుండా వాస్తవాలతో సమాధానం చెప్పాలి అని అన్నారు.

కక్షసాధింపు రాజకీయాలు రాష్ట్రానికి అవసరం లేదు

గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకులు, కార్యకర్తల పై అనేక కేసులు పెట్టి రాజకీయంగా వేధించారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజకీయ కక్షసాధింపుల కంటే అభివృద్ధి, పరిపాలనకే ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్నారు. మతాలు, ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు సృష్టించే రాజకీయాలకు రాష్ట్రంలో స్థానం ఉండకూడదని అన్నారు. ప్రజాస్వామ్యంలో విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని, అదే సమయంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలకు చట్టప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

2019లో జరిగిన నష్టాన్ని పూడ్చేందుకు రెట్టింపు వేగంతో పనిచేస్తున్నాం

2019 తర్వాత రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో జరిగిన జాప్యాన్ని పూడ్చేందుకు చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం రెట్టింపు వేగంతో పనిచేస్తోందని అచ్చెన్నాయుడు అన్నారు. మాకు పదవులు ముఖ్యం కాదు.. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు ముఖ్యం. పోలవరం పూర్తి కావాలి.. అమరావతి నిలబడాలి.. వెలిగొండ ఫలాలు ప్రజలకు అందాలి.. పరిశ్రమలు రావాలి.. యువతకు ఉద్యోగాలు రావాలి.. రైతు బాగుండాలి. ఇదే మా ప్రభుత్వ అజెండా అని పేర్కొన్నారు. రాజకీయ ఆరోపణలకు రాజకీయ ఆరోపణలతో సమాధానం చెప్పడం కాదు.. ప్రజల ముందు వాస్తవాలు పెడతాం. మేము చెప్పే అంశాల్లో తప్పుంటే సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. అదే విధంగా గత ఐదేళ్ల పాలనపై లేవనెత్తుతున్న ప్రశ్నలకు వైసీపీ కూడా వాస్తవాలతో సమాధానం చెప్పాలి అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

పామూరు టిడిపిలో గ్రూపుల పోరు

ఉప సర్పంచ్‌గా ఉండి పంచాయతీ పాలన సాగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారం కోసం టిడిపి పంచన చేరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో మార్కాపురంలో టిడిపి కండువా కప్పించుకున్నా పామూరు టిడిపి నాయకులు మాత్రం యాదాల సాయి ని ఏ పార్టీ కార్యక్రమాలకు రానివ్వలేదు. అధికారం కోసం వచ్చే నాయకులు టిడిపికి అవసరం లేదని, కార్యకర్తలే టిడిపి పార్టీకి నాయకులు అని, ఊసరవెల్లి రాజకీయాలు చేసే వారు పార్టీకి అవసరం లేదని మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు ఇటీవల జరిగిన టిడిపి పట్టణ సమావేశంలో పరోక్షంగా యాదాల సాయిని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పార్టీ కండువా వేయించుకున్నా పామూరులో తనను పట్టించుకోవడం లేదని యాదాల సాయి ఎమ్మెల్యే ఉగ్రకు మొర పెట్టుకున్నారు. దాంతో ఎమ్మెల్యే ఆదివారం యాదాల సాయి అనుచరులను పార్టీలో చేర్చుకున్నారు. ఆ కార్యక్రమానికి టిడిపి మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు, టిడిపి ఆర్యవైశ్య నాయకులు దివి మనోహర్, సోమిశెట్టి నారాయణ, పందిటి హరీష్‌లు హాజరైనా యాదాల సాయి వర్గం పార్టీలో చేరడం వారికి ససేమిరా ఇష్టం లేదు. ఎమ్మెల్యే ఉగ్ర మాత్రం పార్టీలో ఉన్న సీనియర్లకే పదవులు వస్తాయన్నారని, కొత్తగా వచ్చే వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం ఉండదని పాత టిడిపి నాయకులు పూర్తి ధీమాతో ఉన్నారు. పామూరు పంచాయతీలో 16,554 మంది ఓటర్లు ఉన్నారు. 18 వార్డులు ఉండగా ఓసి ఓటర్లు 5,764 కాగా, బిసి ఓటర్లు 9,656, ఎస్సీలు 718 ఓటర్లు కాగా, ఎస్టీలు 416 మంది ఓటర్లు ఉన్నారు.

యాదాల సాయి వర్సెస్ పాత టిడిపి నేతలు

పామూరు టిడిపిలో యాదాల సాయి వర్సెస్ పాత టిడిపి నేతలు అన్నట్లుగా ఉంది. టిడిపి పార్టీలో ఉండి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు దివి మనోహర్, సోమిశెట్టి నారాయణ, పందిటి హరీష్‌లు తీవ్రంగా కృషి చేశారు. గత ఎన్నికల్లో టిడిపికి వ్యతిరేకంగా ధీ అంటే ధీ అని టిడిపిని ఎదుర్కొన్న యాదాల సాయి కిరణ్‌ను పార్టీలో చేర్చుకోవడం ఆ పార్టీలోని ఏ ఒక్క నాయకునికి కూడా ససేమిరా ఇష్టం లేదనే ప్రచారం సాగుతోంది. ఇప్పటికే యాదాల సాయిని పార్టీలో చేర్చుకోవడం పై టిడిపి అధిష్టానానికి ఫిర్యాదులు కూడా వెళ్ళినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో పామూరు పంచాయతీని జనరల్‌కు కేటాయిస్తే ఆది నుండి పార్టీలో ఉన్న ఆర్యవైశ్యులకు కాని లేక ఆర్థిక, అంగ బలంతో పాటు కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటి పైకి తెచ్చే సత్తా ఉన్న ఆకుపాటి వెంకటేష్‌లు కూడా సర్పంచ్ పదవి పై ఆశలు పెట్టుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్‌లు స్థానిక సంస్థల్లో అభ్యర్థుల ఎంపికలో పార్టీలో ఉన్న నాయకుల సీనియార్టీ, సిన్సియార్టీని ప్రామాణికంగా తీసుకుని టిక్కెట్లు కేటాయిస్తారని, పదవుల కోసం పార్టీ మారే వారికి టిక్కెట్ ఇవ్వరని టిడిపి నాయకుల్లో చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా కనిగిరి నియోజకవర్గంలోనే రాజకీయ చైతన్యం అత్యధికంగా ఉండే పామూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి ఎంపిక విషయం పార్టీ అధిష్టానానికి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి కత్తి మీద సాములాగా ఉంటుందనడంలో ఎటువంటి సందేహం లేదు...!

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పునరావాసం

నిర్వాసితుడికి న్యాయం జరిగేలా ప్రత్యేక విచారణ నిర్వహించనున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎం విజయసునీత ఈ ప్రత్యేక పరిశీలన కార్యాచరణను వివరించారు.

దశలవారీగా విచారణ : మేజర్ కుమారులు, కుమార్తెల పరిశీలనను సెప్టెంబర్ 23, 24 తేదీలలో పరిశీలన నిర్వహిస్తామని తెలిపారు. నూతన గృహ నిర్మాణాలు, ఎస్ఈఎస్, గెజెట్ పరిధిలోకి రాని విజ్ఞప్తులను సెప్టెంబర్ 25, 26 తేదీలలో విచారణ బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేపడతాయని తెలియజేశారు.

పారదర్శక ధృవీకరణ విధానం: ప్రజా ఫిర్యాదులలో పేర్కొన్న ప్రతి విజ్ఞప్తిని అధికారులు నిశితంగా పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆధార్ కార్డ్, జనన సర్టిఫికేట్లు, చదువుల ధృవీకరణ పత్రాలు, కుల, వివాహ, మరణ సర్టిఫికేట్లు, రేషన్ కార్డులు, రెవెన్యూ, భూమి రికార్డులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలను ఒరిజినల్ పత్రాలతో పోల్చి క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒరిజినల్ రికార్డులను తనిఖీ చేసిన వెంటనే తిరిగి బాధితులకు అందజేయడం జరుగుతుందని వెల్లడించారు.

బాధ్యతాయుతమైన అధికారుల బృందాలు : జిల్లా పంచాయతీ అధికారి, డ్వామా, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్ (పశుసంవర్ధక శాఖ), ఇరిగేషన్ ఈఈ, మైన్స్, వ్యవసాయ మరియు సహకార శాఖల జిల్లా అధికారుల నేతృత్వంలో బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సదరు బృందాల సమన్వయ బాధ్యతలను జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) పర్యవేక్షిస్తారని స్పష్టం చేశారు.

కలెక్టర్ ఆదేశాలు : అధికారులు కేటాయించిన గ్రామాలకు సంబంధించి ఎలాంటి లోపాలు లేకుండా రికార్డులను సేకరించి నివేదికలు అందించాలని ఆదేశించారు. కేటాయించిన గడువు సమయాల్లోగా అన్ని బృందాలు విచారణ పూర్తి చేసి నివేదికలను సమర్పించాలని స్పష్టం చేశారు. జిల్లా యంత్రాంగం శ్రద్ధతో రూపుదిద్దిన ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వాసితులు వినియోగించుకోవాలని, అర్హులైన నిర్వాసితులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మైదుకూరు అభివృద్ధికి రూ.19 కోట్లతో హెచ్ఏఎం పనులు

ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 22)

మైదుకూరు పట్టణ మౌలిక వసతుల విస్తరణ, అభివృద్ధిలో భాగంగా హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో చేపట్టనున్న రూ.19 కోట్ల విలువైన పనులకు మంగళవారం అధికారికంగా శ్రీకారం చుట్టారు. కుప్పం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన మున్సిపల్ హెచ్ఏఎం ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించగా, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కూడా వర్చువల్ విధానంలో పాల్గొని పట్టణ అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.19 కోట్లతో పట్టణ రాష్ట్రవ్యాప్తంగా రూ.5,500 కోట్ల వ్యయంతో మున్సిపల్ ప్రాజెక్టులు ప్రారంభమవుతున్న నేపథ్యంలో, మైదుకూరు మున్సిపాలిటీకి రూ.19 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో నాణ్యమైన సిమెంట్, తారు రహదారులు, సురక్షితమైన డ్రైనేజీ వ్యవస్థలు, డివైడర్లు, పట్టణ పార్కులు, విద్యుత్ ఆదా చేసే వీధి దీపాలు, వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో పలు సంక్షేమ, అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. అమృత్ 2.0 తాగునీటి సరఫరా, నీటి వనరుల పునరుద్ధరణకు రూ.103.20 కోట్లు, డ్రెయిన్ల అభివృద్ధి పనులకు రూ.18 కోట్లు, వ్యర్థాల నిర్వహణకు రూ.2.54 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వ నిధుల్లో భాగంగా రోడ్లు, పూడికతీత పనులకు రూ.3.34 కోట్లు మంజూరయ్యాయన్నారు. మైదుకూరు పాత మున్సిపల్ కార్యాలయం (శ్రీశక్తి భవన్)లో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రంగస్వామి పర్యవేక్షించారు. పనులన్నింటినీ నిర్దిష్ట గడువు లోగా, పూర్తి నాణ్యతా ప్రమాణాలతో పారదర్శకంగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఏపీ రవీంద్ర, నియోజకవర్గ యంగ్ ప్రొఫెషనల్ పువ్వాడి వినోద్ కుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆకుల కృష్ణయ్య, ఆర్ శ్రీను, గుండంరాజు సుబ్బయ్య, కోన సుబ్బారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత.. పేదలకు భరోసా





దివ్యాంగులకు ఉచిత ట్రై స్కూటీలు, 119 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్, ఎల్ఓసీ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. పీ4 కార్యక్రమం, దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో దివ్యాంగులకు ట్రై స్కూటీలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో అర్హులైన 202 మంది దివ్యాంగులకు ట్రై స్కూటీలు అందించినట్లు చెప్పారు. వాహనాలను వ్యక్తిగత అవసరాలతో పాటు స్వయం ఉపాధికి వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. దాతలు అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అద్దంకి నియోజకవర్గంలో ఇప్పటివరకు సుమారు రూ.32 కోట్ల సీఎంఆర్ఎఫ్ నిధులతో 3,821 మంది పేదలు లబ్ధి పొందారని మంత్రి పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిధిలో లేని వ్యాధులకు, ఆరోగ్యశ్రీ వర్తించని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేదలకు సీఎం సహాయనిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. విద్య, వైద్యం వంటి మౌలిక రంగాలను సామాన్యులకు చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉపాధ్యాయులపై దాడుల విషయంలో వైసీపీ నేతల తీరును మంత్రి విమర్శించారు. కష్టపడి ఉద్యోగాలు సాధించిన వారిని అవమానించడం, నిరుద్యోగులను రెచ్చగొట్టడం సరికాదన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని సూచించారు. అద్దంకి నియోజకవర్గ విద్యార్థులకు ఇప్పటివరకు 11,800కు పైగా సైకిళ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సంస్కరణలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. అద్దంకి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రహదారుల అభివృద్ధికి సుమారు రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అనంతరం 'మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ రాజాబాబు, అధికారులు, కూటమి నాయకులు, స్థానిక నేతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి వైసీపీ సై ఓసి అయితే ఇద్దరు పోటీకి రెడీ

అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొని తమ సత్తా చూపాలని ఇప్పటికే పార్టీ ఇన్‌ఛార్జిలను ఆదేశించారు. అందులో భాగంగా సోమవారం వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ వైసీపీ కార్యాలయంలో కనిగిరి పట్టణంలోని వైసీపీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. ఛైర్మన్ పదవి ఏ కేటగిరికి రిజర్వుడు అయినా పోటీకి సిద్ధంగా ఉండాలన్నారు. పోటీకి సై అనే వారి పేర్లు ఇస్తే తాను అధిష్టానానికి పంపుతానని సమావేశంలో చెప్పినట్లు సమాచారం. ఛైర్మన్ ఓసిలకు కేటాయిస్తే మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పులి శాంతి ఆమె భర్త గోవర్ధన్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ తమ్మినేని సుజాతలు పోటీలో ఉంటామని వారి పేర్లను ఇచ్చినట్లు సమాచారం. బిసిలకు కేటాయిస్తే మాజీ కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను, మాజీ కౌన్సిలర్ రామనబోయిన శ్రీనివాసులు, పొలగాని గురవయ్య, దాసరి మురళిలు పోటీలో ఉంటామని చెప్పినట్లు తెలుస్తుంది. ఏస్సీలకు రిజర్వుడు అయితే మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాణిక్యరావు, ఏఎంసి మాజీ ఛైర్మన్ సాల్మన్ రాజు, దేవరాజు, పలుకూరి భాస్కర్, మహిళా నాయకురాలు నాగమణిలు పోటీకి సిద్ధమని ఇన్‌ఛార్జికి చెప్పారు. అయితే ఆ సమావేశంకు హాజరైన మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రముఖ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాత్రం వ్యక్తిగత కారణాల వలన తాను పోటీలో ఉండనని, పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పినట్లు తెలుస్తుంది. పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి పిడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి హాజరు కాలేదు. దాంతో ఇన్‌ఛార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రసాద్‌రెడ్డికి ఫోన్ చేసి ఛైర్మన్‌గా పోటీ చేసే ఆలోచన ఉందా అని అడిగినట్లు సమాచారం. తాను ఆలోచించి చెబుతానని, తన భార్యకు ఆరోగ్యం బాగాలేదని అన్నట్లు తెలిసింది. అధిష్టానం ఆదేశిస్తే పోటీకి సిద్ధమని చెప్పినట్లు తెలుస్తుంది. టిడిపి నుండి పదవులు ఆశించే వారు మాత్రం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర పైనే ఆశలు పెట్టుకున్నారు.

పర్యాటక క్షేత్రంగా చందవరం అంతర్జాతీయ టూరిస్టులను ఆకర్షించేలా అభివృద్ధి చేస్తాం

కలెక్టర్ రాజాబాబు వెల్లడి

సాంస్కృతికశాఖ డైరెక్టర్‌తో కలిసి బౌద్ధ స్తూపం వద్ద పర్యటన



(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, సెప్టంబర్ 22)

చందవరం బౌద్ధ స్తూపాన్ని పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు తెలిపారు. రాష్ట్ర సాంస్కృతికశాఖ డైరెక్టర్ మల్లికార్జున, ప్రముఖ వైద్యురాలు, టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మీతో కలిసి మంగళవారం ఈ స్థూపాన్ని పరిశీలించారు. స్థూపాన్ని వారు ఆసక్తిగా పరిశీలించి ఆసాంతం కలియతిరిగారు. స్థానికులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలోనే రెండో ప్రాముఖ్యమైన ఈ స్థూపం ప్రకాశం జిల్లాలో ఉందన్నారు. ఈ చారిత్రక వైభవాన్ని కాపాడి భావితరాలకు తెలిపేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిని పర్యాటకముగా అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అంతర్జాతీయ టూరిస్టులు వచ్చేలా చూస్తామన్నారు. ఇక్కడ ఉన్న శిల్పాలను కూడా భద్రపరుస్తామన్నారు. ఇందుకోసమే బుద్ధిజంపైన ఎంతో అధ్యయనం చేసి, ఆయా విషయాల పై అపార జ్ఞానం కలిగి అమరావతిలో నిర్మించిన బుద్ధుని విగ్రహ రూపకల్పనలోనూ కీలకపాత్ర పోషించిన సాంస్కృతికశాఖ డైరెక్టర్‌తో కలిసి ఈ ప్రాంతానికి వచ్చినట్లు చెప్పారు. దీనిని అభివృద్ధి చేసేందుకు డిపిఆర్ రూపొందించే కన్సల్టెంట్ సంస్థను కూడా తీసుకువచ్చామన్నారు. మల్లికార్జున మాట్లాడుతూ క్రీస్తుపూర్వం రెండవ శతాబ్దం నుంచి క్రీస్తు శకం రెండవ శతాబ్దం మధ్య చాలా గొప్ప స్థితిలో ఉన్న ప్రాంతం అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కనుగొన్న 150 స్తూపాలలో ఇదే పెద్దదన్నారు. కాశీ నుంచి కాంచీపురం మధ్యలో ప్రధాన రహదారి వెంబడి ఉన్న ప్రాంతం కావటం, పక్కనే గుండ్లకమ్మ నది ఉండడం వల్ల ఈ స్థూపం ఎంతో ప్రాముఖ్యత కలిగిందన్నారు. విదేశాల నుంచి కూడా ఇక్కడికి వచ్చి బౌద్ధమతంపై పలువురు పరిశోధనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంతో పాటు సమీపంలోని త్రిపురాంతకం ఆలయాన్ని కూడా ఒక సర్క్యూట్‌గా పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రాంత చారిత్రక విశిష్టతను కాపాడుకుంటూ పర్యాటకంగా అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్న సాంస్కృతిక శాఖ డైరెక్టరుకు, కలెక్టరుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారి వెంట పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ సురేష్, అసిస్టెంట్ డైరెక్టర్ జరీనా బేగం, పర్యాటక శాఖ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జయదేవ్, ఆర్డీఓ విజయ జ్యోతి కుమారి, డిపిఓ అనుపమ, ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, భూగర్భ నీటివనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, స్థానిక అధికారులు ఉన్నారు.





ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆపన్నహస్తం

వైద్య ఖర్చులకు రూ.1.54 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ

ఎమ్మెల్యే ఏలూరి చొరవతో చికిత్సకు ఆర్థిక భరోసా



(షణ్ముఖ వెలుగు, కారంచేడు, సెప్టంబర్ 22)

అనుకోని బైక్ ప్రమాదం.. గాయాలతో ఆసుపత్రి పాలైన వ్యక్తి.. వైద్య ఖర్చులు ఎలా భరించాలో తెలియని పరిస్థితి.. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందిన ఆర్థిక సాయం ఆ కుటుంబానికి ఊరటనిచ్చింది. పర్చూరు నియోజకవర్గంలోని కారంచేడు మండలం స్వర్ణ గ్రామానికి చెందిన షేక్ మాసుమ్ పీరా బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. వైద్యానికి అయ్యే ఖర్చులను భరించడం కష్టంగా మారిన నేపథ్యంలో ఆయన తరఫున ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం కోసం చర్యలు చేపట్టారు.

రూ.1.54 లక్షల ఎల్ఓసీ మంజూరు

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు లేఖతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1,54,152 విలువైన ఎల్ఓసీని మంజూరు చేశారు. గుంటూరులోని విజయకృష్ణ ఆసుపత్రిలో చికిత్స అందించేందుకు ఈ ఎల్ఓసీ మంజూరు చేశారు. ప్రమాదంతో ఒక్కసారిగా వైద్య ఖర్చుల భారాన్ని ఎదుర్కొంటున్న కుటుంబానికి ఈ సాయం కొంత ఆర్థిక ఊరటనిచ్చింది. అనారోగ్యం, ప్రమాదం వంటి అనుకోని పరిస్థితుల్లో వైద్యానికి డబ్బు సమకూర్చుకోవడం సామాన్య కుటుంబాలకు పెద్ద సవాలుగా మారుతుంది. అలాంటి సమయంలో ప్రభుత్వ సహాయనిధి ద్వారా లభించే సాయం చికిత్స కొనసాగించేందుకు తోడ్పడుతుంది.

అభ్యర్థన పై స్పందించి.. సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం

షేక్ మాసుమ్ పీరా చికిత్సకు ఆర్థిక సాయం అవసరమని గుర్తించిన ఎమ్మెల్యే ఏలూరి కార్యాలయం నుంచి సీఎంఆర్ఎఫ్‌కు సిఫార్సు చేశారు.దీంతో ముఖ్యమంత్రి కార్యాలయం ఎల్ఓసీ మంజూరు చేసింది.'ప్రమాదం జరిగిన వేళ వైద్యం అందక ఇబ్బంది పడకూడదు' అని మానవీయ దృక్పథంతో ప్రజల నుంచి వచ్చే వైద్య సహాయ అభ్యర్థనలను పరిశీలించి, అర్హత మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు .చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ప్రభుత్వ సాయం అందడం, ప్రమాదం నుంచి కోలుకునే దిశగా మరో భరోసా కల్పించినట్లైంది.

దివాంగుడికి రూ.80వేలు ఆర్థిక సహాయం

సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 22)

హైదరాబాద్ బాలనగర్ చెందిన దివాంగుడు దోబాకి శివకుమార్ పుట్టు వికలాంగుడు తన భార్య మహాలక్ష్మి (తను కూడా వికలాంగురాలి) ఒక పాపను జన్మనిచ్చి అదే రోజు కన్ను మూసింది. తను వికలాంగుడు అవటం వల్ల పాపను పోషించుకోలేని పరిస్థితి కనీసం పాల డబ్బాలు కూడా ఖర్చు చెయ్యలేని పరిస్థితి సోషల్ మీడియాలో ఒంగోలులోని సూర్యా శ్రీ చారిటబుల్ ట్రస్ట్ గురించి తెలుసుకొన్నారు. తనయొక్క దీన పరిస్థితి ట్రస్ట్‌కి తెలియపరిచారు. స్పందించిన ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ షహనాజ్, సెక్రటరీ సర్దార్ భాష దాతలతో మాట్లాడి వారి సహకారంతో ట్రస్టు కార్యాలయంలో పాపకి పాల డబ్బాలు, డైపర్స్, పాపకి ఏ ఇబ్బంది లేకుండా రెండు సంవత్సరాలకి సరిపడా రూ.80 వేలు పాల డబ్బాలు, డైపర్స్ నిమిత్తం అందజేయడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి సహాయం చేసినందుకు షహనాజు సర్దార్‌కి పాప తండ్రి శివకుమార్ ధన్యవాదాలు తెలిపారు.

ఈదురుగాలులకు విరిగిన విద్యుత్ స్తంభాలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 22) మండలంలో మంగళవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో పాటు ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. భారీ ఈదురు గాలులకు మున్నంవారిపాలెం స్మశానం దగ్గర 11కేవి విద్యుత్ లైన్ సంబందించి ముడు విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో సమాచారం అందుకున్న విద్యుత్ అధికారులు ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. విద్యుత్ శాఖ అధికారులు సత్వరమే స్పందించి యుద్ధ ప్రతిప్రదికన కొత్త స్తంభాలు ఏర్పాటు చురుగ్గా చేపడుతున్నారు.





ఎన్టీఆర్ అంటే మూడక్షరాల పేరు కాదు తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక

పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా ఎన్టీఆర్ ఘనతే

దామచర్ల ఆంజనేయులు ఈ ప్రాంతానికి చేసిన సేవలు చిరస్మరణీయం

టీచర్ల పై గొడ్డలి పార్టీ దాడులు దుర్మార్గం

రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలి

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టంబర్ 22)

ఎన్టీఆర్ అనేది మూడక్షరాల పేరు కాదు అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం కొండపి మండలం పెడకండ్లకుంటలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కింజరాపు అచ్చెన్నాయుడు, సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాల ఆవిష్కరణ అనంతరం పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ అనేది మూడక్షరాల పేరు కాదు అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక. తెలుగు జాతి శక్తిని దశ దిశలా చాటి చెప్పిన మహనీయులు ఎన్టీఆర్. విప్లవాత్మకమైన సంక్షేమ, అభివృద్ధి పధకాలు తీసుకొచ్చి పేదల గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ .పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఎన్టీఆర్ పాలనలో తనదైన ముద్ర వేశారు. ఎన్టీఆర్ సినీ రంగంలో ఉన్నా, రాజకీయ రంగంలో ఉన్న ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డారు.తెలుగుజాతి ఉన్నంతకాలం ఎన్టీఆర్ కీర్తి అజరామరంగా వెలుగుతూనే ఉంటుంది. అంజనేయులు ఆయన ఎమ్మెల్యేగా, మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయం. ఈ ప్రాంతంలో దామచర్ల ఆంజనేయులు చేసిన అభివృద్ధి నేటికీ మన కళ్ళ ముందు కనిపిస్తోంది. కొండపి నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జిలు నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యాన్ని సులభతరం చేశారు. ఈ ప్రాంతంలో దశాబ్దాల తరబడి ఉన్న సమస్యలకు దామచర్ల ఆంజనేయులు పరిష్కారం చూపించారు. ఈ ప్రాంత ప్రజల గుండెల్లో పెద్దాయనగా దామచర్ల ఆంజనేయులు చిరస్థాయిగా నిలిచిపోయారు. సీఎం చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా పాలన సాగిస్తూ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. వెలిగొండ పూర్తికాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక యుద్ధ వెలుగొండ పనులు పూర్తి చేసి నీళ్లు ఇచ్చామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గొడ్డలి పార్టీ గూండాలు బరితెగించి గురువులపై దాడులకు తెగబడుతున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ కుట్రలు పన్నుతున్న గొడ్డలి పార్టీ ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించక తప్పదు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలని మంత్రి స్వామి అన్నారు.





ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు నివాసంలో

అల్పాహార విందులో పాల్గొన్న మంత్రులు ఎమ్మెల్యేలు, చైర్మన్‌లు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 22) ఒంగోలు, కొండపిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యేందుకు తరలివచ్చిన ప్రజాప్రతినిధులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు తన నివాసంలో ఆత్మీయ స్వాగతం పలికారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాచగర్ల వెంకటరావు, సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, తదితరులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఆయన సతీమణి నాగసత్యలత, కుమార్తెలు అనీషా లక్ష్మీ, తానీషా లక్ష్మీలు సాదర స్వాగతం పలికారు. ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం ఏర్పాటు చేసిన ఈ అల్పాహార విందులో నేతలు ఆత్మీయంగా మాట్లాడుకోవటానికి వేదికగా మారింది.









ఘణంగా వరల్డ్ రోజ్ డే కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 22) వరల్డ్ రోజ్ డే" సందర్భంగా మంగళవారం ఉదయం ఉప్పుటూరులో ప్రభుత్వ హోమియో వైద్యులు దాసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ కెనడాలోని మిలిండా రోజ్ అనే 12 సంవత్సరాల బాలిక ఛాతి క్యాన్సర్ బారిన పడినప్పుడు, వైద్యులు ఆమె ఆరు వారాలు కంటే ఎక్కువ బ్రతుకదు అన్నారని, కానీ ఆమె మనోధైర్యంతో ఆరు నెలల జీవించిందని, ఆ సమయంలో ఆమె తన వ్యాధిని తలుచుకుని బాధపడకుండా మిగిలిన క్యాన్సర్ బాధితులను ఉత్సాహ పరుస్తూ వారికి అండగా నిలిచిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని, అందుకే ఆమె మరణ దినాన్ని నేడు ప్రపంచమంతా "వరల్డ్ రోజ్ డే" గా జరుపుతూ క్యాన్సర్ పట్ల ధైర్యాన్ని, అవగాహనను వైద్యులు పెంపొందిస్తున్నారని, ఎవరికైనా తీవ్రమైన రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం, బాగా బరువు తగ్గిపోవడం వంటి లక్షణాలతో పాటు, శరీరంలో వేగంగా పెరుగుతున్న నొప్పితో కూడిన కణితులు ఉన్నట్లయితే క్యాన్సర్ అయ్యే అవకాశం ఉండవచ్చునని, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యుని సంప్రదించడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని ముందుగానే పసిగట్టవచ్చునని, చివరి దశలో కన్నా తొలి దశలోనే క్యాన్సర్ను గుర్తిస్తే ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకోవచ్చునని, క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉండాలంటే ధూమపానం, మద్యపానం, మితిమీరిన ప్లాస్టిక్ వాడకం వంటి వాటికి దూరంగా ఉంటూ, పౌష్టికాహారం తీసుకుంటూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, క్యాన్సర్ వ్యాధిలో ఔషధాలతో పాటు మనోధైర్యం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

పర్చూరులో అభివృద్ధి పనులకు శ్రీకారం

ఈ నెల 24న మంత్రి, ఎమ్మెల్యే విస్తృత పర్యటన

రూ.10.17 కోట్ల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పర్యటన



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టంబర్ 22) పర్చూరు నియోజకవర్గంలో రూ.10.17 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి, సంక్షేమ పనులకు ఈ నెల 24న రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శ్రీకారం చుట్టనున్నారు. పలు రహదారులు, తాగునీటి వసతులు, వైద్య సదుపాయాలు, సీసీ రోడ్లు, పశువైద్యశాల తదితర పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు క్యాంపు కార్యాలయానికి మంత్రి చేరుకుంటారు. 3 నుంచి 3.30 గంటల వరకు ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. అనంతరం 134 మందికి రూ.66.83 లక్షల సీఎం ఆర్‌ఎఫ్ చెక్కులను అందజేస్తారు. సాయంత్రం 4.05 గంటలకు రూ.77 లక్షలతో నిర్మించనున్న బొబ్బేపల్లి– రాజుగారిపాలెం ఆర్‌అండ్‌బీ రహదారికి శంకుస్థాపన చేస్తారు. 5 గంటలకు మార్టూరులో రూ.2.80 కోట్లతో నిర్మించిన మార్టూరు–గన్నవరం ఆర్‌అండ్‌బీ రహదారిని ప్రారంభిస్తారు. 6 గంటలకు గన్నవరం చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. సాయంత్రం 6.30 గంటలకు పూనూరు గ్రామానికి చేరుకుని రూ.3 కోట్లతో నిర్మించిన ఆర్‌అండ్‌బీ రహదారిని ప్రారంభిస్తారు. అనంతరం రూ.29 లక్షలతో చేపట్టనున్న ఫిల్టర్‌బెడ్ పనులకు శంకుస్థాపన చేస్తారు. రెండు విలేజ్ హెల్త్ క్లినిక్‌లను రూ.66 లక్షలతో హోమియోపతి ఆసుపత్రిని రూ.32 లక్షలతో నిర్మించిన పనులను ప్రారంభిస్తారు. రూ.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించడంతో పాటు రూ.30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాలకు శంకుస్థాపన చేస్తారు. అలాగే 600 ఎస్సీ కుటుంబాల నివాసాలకు జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి వసతి, రూ.93.40 లక్షలతో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లకు సంబంధించిన పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

చరిత్రలో నిలిచేలా అభివృద్ధి పనులు
వేల కోట్లతో కనివిని ఎరుగని రీతిలో నిధులు


రూ.30 కోట్లతో పనులకు శ్రీకారంలో జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 22)
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి చరిత్రలో నిలిచిపోయేలా కనివిని ఎరుగని రీతిలో వేల కోట్ల నిధులు కేటాయిస్తోందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం పట్టణంలోని పలు అభివృద్ధి పనులకు హైబ్రిడ్ యాన్యూటి మోడల్ పథకం ద్వారా రూ.30 కోట్ల నిధులను ప్రభుత్వ కేటాయింపులు జరపగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి వర్చువల్ గా శంకుస్థాపనలు చేశారు. శంకుస్థాపనలు అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆనాడు మాచర్ల పట్టణంలో పర్యటించినప్పుడు మున్సిపాలిటి అభివృద్ధికి రూ. 50 కోట్లు నిధులు అందిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాటకు కట్టుబడి దఫాలు వారీగా నిధులు అందజేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో




రాష్ట్రంలోని పట్టణాల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. గత ప్రభుత్వంలో మున్సిపాలిటీలకు రూ.2 కోట్ల నిధులు రావడమే గొప్పగా భావించే పరిస్థితి ఉండేదని, ఒకేసారి రూ.30 కోట్ల నిధులు మున్సిపాలిటికి సమకూర్చడం గర్వంగా ఉందన్నారు. సమగ్ర తాగునీటి సరఫరాకు దాదాపు రూ.1,000 కోట్లతో భారీ ప్రాజెక్టులు నిర్మాణాలు ప్రారంభమయ్యాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని, వరికపూడిశెలపై ప్రత్యేక దృష్టితో భూసేకరణ ప్రక్రియను డిసెంబర్‌లోపు పూర్తి చేయాలని లక్ష్యంతో అడుగులు ముందుకు పడుతున్నాయని వివరించారు. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తయితే ఈ ప్రాంతంలో సాగు, తాగు నీటి వసతులు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ రంగానికి తిరుగులేని ఊతం లభిస్తోందని ఆయన వెల్లడించారు. మరోవైపు పర్యాటకం, పరిశ్రమలకు



సైతం కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వెనుకబడిన ఎగువ పల్నాడుకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు ప్రజల జీవనాడిలా మారబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి మరిన్నీ నిధులు తెచ్చి, అధికారులు సమన్వయంతో ప్రజలకు, ప్రాంతాల అభివృద్ధికి మేలు జరిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషన్ వేణుబాబు, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మధుసూదన్ యాదవ్, ఎస్సీ కార్పోరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మదార్ సాహెబ్, కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు పెదవెంకటరామిరెడ్డి, కొమెర దుర్గారావు, పోలూరు నరసింహారావు, మద్దిగపు చిన వెంకటరామిరెడ్డి, మాచర్ల వాసు, కంభపాటి అనిల్ కుమార్, మందలపు రామకృష్ణ, వజ్రం నాయక్, తదితరులు పాల్గొన్నారు.


రాబోయే రెండేళ్లలో పదివేల ఉద్యోగాలు

భూములిచ్చిన రైతు కుటుంబాలకు తొలిప్రాధాన్యత
నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పిస్తా
కందుకూరులో జాబ్ మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
ఇంటర్వ్యూలు నిర్వహించిన ఇండోసోల్ కంపెనీ





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 22)
పరిశ్రమల కోసం భూములు త్యాగం చేసిన రైతుల కుటుంబాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వెల్లడించారు.



ఇండోసోల్ కంపెనీ ఆధ్వర్యంలో కందుకూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో మంగళవారం ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 500 మంది పైగా నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మన నియోజకవర్గంలో బిపిసిఎల్, ఇండోసోల్, వాటి అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయి. వాటి ద్వారా రాబోయే రెండేళ్లలో సుమారు పదివేలకు పైగా ఉద్యోగాలు వస్తాయి. పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతులకు కుటుంబాలకు ముందుగా ప్రాధాన్యం ఇస్తాం. డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులందరికీ ఉపాధి కల్పించే బాధ్యత నాది అని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. బిపిసిఎల్‌లో ఉద్యోగాల కోసం ఆరు నెలలపాటు కంపెనీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు దానిని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తు చాలా బాగుంటుంది. మనరాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అనుకూల వాతావరణం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ గార్లపై నమ్మకంతో కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. దేశంలోని పెట్టుబడులలో 27% మన రాష్ట్రానికే వస్తున్నాయి. నిరుద్యోగులు కూడా ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ కొత్త కోర్సులు నేర్చుకోవాలి. అప్పుడే ఆయా రంగాల్లో ఎదిగే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చేలా యువత కష్టపడుతూ ఇలాంటి జాబ్ మేళాలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ఇంటర్వ్యూలో సెలెక్ట్ కాలేదని ఎవరూ నిరుత్సాహ పడొద్దు. నేను కూడా మొదటి ప్రయత్నంలో సివిల్స్ సాధించలేకపోయాను. తర్వాత కష్టపడితేనే సాధ్యమైంది. యువతీ యువకులు పట్టుదలతో ఉద్యోగాలు సాధించాలి. వారికి ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇండోసోల్ ప్రతినిధులు వంశీ, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపల్ రియాజుద్దీన్, కాంట్రాక్టర్ వెంకటరావు, పలువురు టిడిపి నేతలు పాల్గొన్నారు.

చాకిచెర్ల గ్రామంలో పోషణ మహా కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 22)
మండలంలోని వీరేపల్లి సెక్టార్ చాకిచెర్ల గ్రామపంచాయతీ నందు మంగళవారం పోషణ మాస ఉత్సవాలు ఘనంగా సిడిపిఓ మాధవి లత, రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపివో మాట్లాడుతూ గర్భిణీలకు తల్లులకు పోషకాహారం గురించి అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే బాలామృతం బాలసంజీవునికిట్లు ప్రోటీన్ ఫుడ్స్ పాలు గుడ్లు ఆకుకూరలు జెండా కి ఎన్ని రంగులు ఆ రంగుల వర్ణం ఉన్న ఫుడ్స్ గురించి ఆకుపచ్చని వర్ణంలో ఉన్న ఆకుకూరలుకూరగాయలు తెలుపు వర్ణంలో ఉండే పాలు గుడ్లు, జున్ను పన్నీరు ఫుడ్స్ గురించి క్యారెట్ కూరగాయలు గురించి తెలియజేశారు. ఆరు నెలలు నిండిన తర్వాత బిడ్డకు తినిపించాల్సిన ఆహారం గురించి తల్లులు తినవలసిన ఆహారం గురించి ఈమునైజేషన్ గురించి. జూఎఎజఎ ప్రధానమంత్రి మాతృత్వ వందన పథకం గురించి అంగన్వాడీ సెంటర్లో ఇచ్చే ఫుడ్స్ గురించి. తల్లులకు 6 నెలలు నిండిన బిడ్డలకు సమతుల్యమైన ఆహారం .వివిధ రకాలలో ఎలా తినిపించాలి. మాంసాహారం శాఖాహారం పిల్లలకి ఏ నెలలో ఏ రకాలుగా తినిపించాలి. ఎంత క్వాంటిటీలో తినిపించాలి. చక్కెర ఉప్పు నూనెలు ఎక్కువ వాడకం వల్ల వచ్చే సమస్యల గురించి. గర్భవతిగా ఉన్నప్పటి నుంచి బిడ్డ రెండు సంవత్సరాలు నిండే వరకు వెయ్యి రోజులు తల్లి బిడ్డ సంరక్షణ గురించి తల్లులకి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, గర్భిణీలు, పాలిచ్చే తల్లులు పిల్లల తల్లులు అందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించారు.

మేదరమెట్లలో పీజీఆర్ఎస్
డాక్టర్ సాయితేజకు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, మేదరమెట్ల, సెప్టెంబర్ 22)
మేదరమెట్లలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి హాజరైన ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను డాక్టర్ సాయితేజ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే వివిధ ఆరోగ్య సమస్యల పై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జన్మదినోత్సవం జరుపుకుంటున్న డాక్టర్ సాయితేజకు కలెక్టర్ పి రాజాబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సాయితేజను అభినందించారు.

అద్దంకి నియోజకవర్గంలో బీసీవై పార్టీకి కొత్త కమిటీ



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 22)
నియోజకవర్గ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ కన్వీనర్‌గా తాళ్లూరి వెంకటకృష్ణ, ఎస్సీ సెల్ కన్వీనర్‌గా మార్క్, సోషల్ మీడియా కన్వీనర్‌గా అనిల్, యూత్ కో-కన్వీనర్‌గా యోగేశ్వరరావు, బీసీ సెల్ కన్వీనర్‌గా లక్ష్మయ్యను నియమిస్తూ పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వారు పార్టీ అధినేత రామచంద్ర యాదవ్, రాష్ట్ర పొలిటికల్ ఎసెన్స్ కమిటీ సభ్యురాలు సామ్రాజ్యంకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

చీరాల అభివృద్ధికి రూ.144 కోట్లు



(షణ్ముఖ వెలుగు, చీరాల, సెప్టెంబర్ 22)
చీరాల మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య అన్నారు. పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు హెచ్ఏఎం (హైబ్రిడ్ యాన్యూటీ మోడల్) పథకం కింద చేపట్టే అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల మున్సిపల్ ఆడిటోరియం నుంచి ఎమ్మెల్యే కొండయ్య, కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. చీరాల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భారీగా నిధులు కేటాయించారని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికే 80 అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, 15వ ఆర్థిక సంఘం, ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక, డీఎంఎఫ్ నిధులతో రూ.34.83 కోట్లతో పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. తాజాగా హెచ్ఏఎం పథకం కింద చీరాల మున్సిపాలిటీకి రూ.144 కోట్లు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. ఈ నిధులతో మురుగునీటి వ్యవస్థ, రహదారులపై డివైడర్లు, పార్కులు, వీధి విద్యుత్ దీపాలు, ఇతర మౌలిక వసతులను అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. 139 సిమెంట్ రోడ్ల పనులు, 8.26 కిలోమీటర్ల మేర వీధి విద్యుత్ దీపాల ఏర్పాటు, పార్కుల అభివృద్ధి, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు. చీరాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించడం పట్ల పట్టణ ప్రజల తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చీరాల ఆర్డీవో నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్టిఫికేట్‌ల వెరిఫికేషన్
జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 22)
పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల మేజర్లకు బుధవారం మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాల్లోని మేజర్ కుమారులు, మేజర్ కుమార్తెలు ఇప్పటికే సమర్పించిన దరఖాస్తులకు సంబంధించి ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు మార్కాపురం మార్కెట్ యార్డులో జరుగుతుందన్నారు. ఇప్పటికే అర్జీలు సమర్పించిన అర్జీదారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. అర్ధవీడు మండలం రామలింగేశ్వరపురం, కృష్ణాపురం, లక్ష్మీపురం, మార్కాపురం మండలం గొట్టిపడియ, అక్కచెరువు తాండా, పెద్దారవీడు మండలం గుండంచెర్ల, కాటమరాజు తండా నిర్వాసితులు హాజరు కావాలన్నారు. రేషన్ కార్డు, పాత ఓటరు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, స్టడీ సర్టిఫికెట్లు, నివాస ధ్రువీకరణ పత్రాలు, సంబంధిత ఇతర ఒరిజినల్ పత్రాలు ఏవైనా ఉంటే వాటిని తీసుకురావాలన్నారు. పైన పేర్కొన్న గ్రామాలకు సంబంధించిన అర్హత కలిగినటువంటి అర్హులైన నిర్వాసితులు బుధవారం ఉదయం 10 గంటలకు మార్కెట్ యార్డుకు చేరుకుని, గ్రామాల వారిగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో అధికారులకు తమ ఒరిజినల్ డాక్యుమెంట్లను చూపించి వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అంకితభావంతో పనిచేస్తూ కష్ట కాలంలో పార్టీకి నిలిచిన మహోన్నత వ్యక్తి దామచర్ల ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 22)

తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి, పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్, స్వర్గీయ దామచర్ల ఆంజనేయులు 19వ వర్ధంతి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ ఎదురుగల ఆంజనేయులు విగ్రహానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు, డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ కష్ట కాలంలో పార్టీకి నిలిచిన మహోన్నత వ్యక్తి దామచర్ల ఆంజనేయులు అని కొనియాడారు. ఆయన కుటుంబం నుండి రాజకీయాల్లోకి వచ్చిన ఆంజనేయులు గారి మనవళ్లు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కూడా అయన బాట లో నిరంతరం తెలుగుదేశం పార్టీలో ఉంటూ ప్రజాసేవకు అంగీతమై పనిచేస్తుందన్నా నాయకులు అని



తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ సైన్యం కలిసికట్టుగా పనిచేయవలసిన అవసరం ఉందని అన్నారు. ఎన్టీఆర్ భవన్లో అన్న నందమూరి తారకరామారావు, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ప్రజానేతగా సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి,తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నాయకులు మా పెద్దాయన, నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించేవారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసారు అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, స్థానిక నేతలు, పార్టీ కార్యకర్తలు అభిమానులు మధ్య వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది.







సోషల్ మీడియా ఫేక్ న్యూస్‌లపై విద్యార్థులకు అవగాహన



(షణ్ముఖ వెలుగు, చీరాల, సెప్టంబర్ 22)

సోషల్ మీడియా వేదికల్లో వచ్చే ఫేక్ న్యూస్‌పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని శక్తి, ఈగల్ టీం సభ్యులు సూచించారు. చీరాల టౌన్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వచ్చే ప్రతి సమాచారాన్ని నమ్మకుండా నిజానిజాలు పరిశీలించాలని సూచించారు. సమస్యలు ఎదురైతే 100, 112, 181, 1972, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై పాల్ రవీంద్ర, ఏఎస్సై శివకుమారి, శక్తి టీం సభ్యుడు సుబ్బారావు, ఈగల్ టీం సభ్యుడు సురేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్య దశనుంచే నైతిక విలువలు నేర్చుకోవాలి


ప్రధానోపాధ్యాయులు చిలక పాటిసత్యనారాయణ



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 22)

మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో గల లింగారెడ్డి కాలనీ మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ మౌలాలి సేకరించి రూపొందించిన మంచిమాటలు పాంప్లేట్లను మంగళవారం కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చిలకపాటి సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు మంచి మాటలు చెపుతూ జ్ఞానం, నైపుణ్యాలను ఎప్పుడైనా సాధించవచ్చు అన్నారు. కానీ సత్ప్రవర్తన, మంచి నడవడిక, వినయం, విధేయత, పట్టుదల సభ్యత, సంస్కారం ఇలాంటి మంచి అలవాట్లు చిన్నతనం నుంచే నేర్చుకోవాలని ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ తెలిపారు. రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి తోట నరసింహులు సహకారంతో ఉపాధ్యాయుడు మౌలాలి 300 మంది విద్యార్థులకు మంచిమాటలు పాంప్లెట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చల్లారెడ్డిపాలెంలో వేడెక్కిన స్థానిక సంస్థల పోరు?



(షణ్ముఖ వెలుగు, చీరాల, సెప్టంబర్ 22)

స్థానిక సంస్థలు జరిపేందుకు ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండటంతో వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం లో రాజకీయం వేడెక్కింది. ప్రస్తుత గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కీర్తి పూర్ణ యాదవ్ సర్పంచ్ రేసులో ఉండాలని కార్యకర్తలతో పాటు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వాట్సప్, సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాన్ని వెళ్లబుచ్చుతున్నారు. ఎమ్మెల్యే కొండయ్య, ఆయన కుమారులు అమర్నాథ్, మహేందర్ నాథ్‌ల సహకారంతో కీర్తి పూర్ణ చల్లారెడ్డిపాలెం గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేశారని గ్రామస్తులు బహిరంగంగానే చెబుతున్నారు. గ్రామంలో సిసి రోడ్లు, సైడ్ కాలువలు, ఇంటింటికి నీరు, పారిశుధ్యం, స్ట్రీట్ లైట్ ల ఏర్పాటుకు ఎమ్మెల్యే సహకారంతో కీర్తిపూర్ణ చొరవ చూపేరని అంటున్నారు. ఆయన సర్పంచ్ అయితేనే గ్రామపంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద స్థానిక సంస్థల వేళ రాజకీయం వేడెక్కింది.

బద్వేలు మున్సిపాలిటీలో ఓటర్ల జాబితా ప్రచురణ



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టంబర్ 22)

బద్వేలు పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ సాధారణ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ మేరకు బద్వేలు మున్సిపాలిటీలోని మొత్తం 40 వార్డులకు సంబంధించిన వార్డుల వారీ ఫోటో ఓటర్ల జాబితాను మంగళవారం అధికారికంగా ప్రచురించినట్లు పురపాలక సంఘ కమిషనర్ యం కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం, పరిశీలన కోసం ఈ ఓటర్ల జాబితాను క్రింది ప్రభుత్వ కార్యాలయాలలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. బద్వేలు పురపాలక సంఘ కార్యాలయం, బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్‌డీఓ) కార్యాలయం, బద్వేలు తహశీల్దారు కార్యాలయం, గోపవరం తహశీల్దారు కార్యాలయాల్లో ఈ ఓటర్ల జాబితాలో ఉన్నాయన్నారు. మంగళవారం నుండి ప్రజలు, ఓటర్లు ఆయా కార్యాలయాలకు వెళ్లి తమ పేర్లు, వార్డు వివరాలను పరిశీలించుకోవచ్చని కమిషనర్ సూచించారు.

దళిత యువకుడు చీకటి గోపి మృతి పై సిబిఐ విచారణ జరిపించాలి

రాష్ట్ర మాల మహానాడు దృష్టిలో దాసరి శివాజీ డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 22)

గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన దళిత యువకుడు చీకటి గోపిని పోలీసులు చిత్రహింసల పెట్టడం వలన మరణించాడని వారి కుటుంబ సభ్యులు మరియు దళిత సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో చీకటి గోపి మృతి పై సిబిఐ విచారణ జరిపించి చీకటి గోపి మృతికి కారుకులైన పోలీసు వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ మంగళవారం నా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత యువకుడు చీకటి గోపిని ఒక దొంగ తన నేరంలో చీకటి గోపీని విచారణ పేరుతో తాడికొండ పోలీసులు ఆగస్టు 24వ తేదీన పోలీస్ స్టేషన్కు తీసుకుని వెళ్లారు. ఆగస్టు 25 26 తేదీలలో చీకటి గోపిని పోలీస్ స్టేషన్లో విచారణ పేరుతో చిత్రహింసలు పెట్టారు. అదే సమయంలో పోలీసులు చిత్రహింస్తుల వలన అధిక దెబ్బలు తగలటం వలన థర్డ్ డిగ్రీ ఉపయోగించడం వలన జ్వరం రావడంతో చీకటి గోపి తమ్ముడు సతీష్ తో పోలీసులు ఆగస్టు 27వ తేదీన పోలీసులు ఫోన్ చేసి మీ అన్నకు జ్వరం వచ్చింది టాబ్లెట్లు తీసుకొని రమ్మని చెప్పారు దానితో మరింత క్షేత్రం గుంటూరు జిజిహెచ్ హాస్పిటల్కు తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. చీకటి గోపి మరణించి ఇప్పటికీ 20 రోజులు అయినప్పటికీ ఎలాంటి కేసు లేకపోయినా గోపిని నిర్బంధించి అత్యంత కిరాతకంగా పోలీసులు కొట్టడం వలన దెబ్బలు తట్టుకోలేక మరణించిన చీకటి గోపి మృతి పై పలు అనుమానాలు రేకుతున్నాయి . దీని పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి సిబిఐ విచారణ జరిపించి చీకటి గోపి మృతిపై వేగంగా దర్యాప్తు జరిపించి వారి కుటుంబానికి పాతిక లక్షలు ఎక్స్‌గ్రేషియా వారి భార్యకి ప్రభుత్వ ఉద్యోగం సొంత ఇల్లు పిల్లలకి కార్పొరేట్ విద్య అందించాలని రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు దాసరి శివాజీ డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలియజేశారు.

వ్యవసాయ విద్యార్థులకు పారిశ్రామిక పాఠాలు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 22)

మండలంలోని స్థానిక చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు నందు మంగళవారం పాఠశాలలో చదువుతున్న 9వ,10వ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్ కోర్సు నందు అగ్రికల్చర్ ట్రేడ్ లో బాగంగా చీరాలలోని అశ్రిత నర్సరీ, గార్డెన్‌కు పారిశ్రామిక సందర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యవసాయ రంగంపై ప్రత్యక్ష అవగాహన కల్పించడంతో పాటు, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు కె.శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ ట్రేడ్ ఉపాధ్యాయులు కృష్ణ నాయక్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో వివిధ రకాల మొక్కలు, వాటి పెంపకం, సంరక్షణ, సాగు పద్ధతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నర్సరీ నిర్వాహకులు మరియు సిబ్బంది మొక్కల రకాలు, వాటి పెరుగుదలకు అవసరమైన పరిస్థితులు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, మొక్కలకు వచ్చే తెగుళ్లు, వాటి నివారణ చర్యలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా మొక్కలను పరిశీలిస్తూ, వ్యవసాయానికి సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, శాస్త్రీయ విధానాలు మరియు సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై కూడా అవగాహన పొందారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థుల్లో వ్యవసాయంపై ఆసక్తి, పరిశీలనా నైపుణ్యం, ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందాయిని ఉపాధ్యాయులు వివరించారు. పుస్తక జ్ఞానాన్ని ప్రత్యక్ష అనుభవంతో అనుసంధానం చేసే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో విజ్ఞానదాయకంగా నిలిచిదన్నారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి, అగ్రికల్చర్ ట్రేడ్ ఉపాధ్యాయుడు కృష్ణ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

కందుకూరు మున్సిపాలిటీ
అభివృద్ధికి మరో రూ.30 కోట్లు





పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు

అభివృద్ధికి అడ్డుపడడం సరికాదు

వైసిపికి బుద్ధి చెప్పేలా మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ఎమ్మెల్యే పిలుపు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 22)

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న హైబ్రిడ్ యాన్యుటి మోడల్ ప్రాజెక్ట్ కింద కందుకూరు మున్సిపాలిటీకి రూ.30 కోట్ల నిధులు కేటాయించారు. వీటితో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, సెంట్రల్ డివైడర్లు, లైటింగ్, పార్కుల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలో చంద్రబాబు వర్చువల్‌గా ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా కందుకూరులోని అంబేద్కర్ విగ్రహం వద్ద, పనుల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం జనార్ధనస్వామి కళ్యాణ మండపంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే లైవ్ లో వీక్షించారు. సబ్ కలెక్టర్ దామెర హిమవంశీ, మున్సిపల్ కమిషనర్ అనూష, పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు, శివారు ప్రాంతాలకు తాగునీటి కోసం 40 కోట్లు ఇచ్చారు. మిగిలిన వాటితో కలిపి మొత్తంగా రూ.150 కోట్లతో పనులు జరుగుతున్నాయి. ప్రస్తుత హెచ్ఏఎం ప్రాజెక్టు ద్వారా మరో రూ.30 కోట్లు ఇస్తున్నందుకు ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. వీటితో సిసి రోడ్ల నిర్మాణంతో పాటు పాత ఇటుక కాలువల స్థానంలో కాంక్రీట్ కాలువలను నిర్మించేందుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. మరో 2 పార్కులను కూడా సుందరంగా తీర్చిదిద్దబోతున్నామని చెప్పారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని వైసీపీ నేతలకు ఎమ్మెల్యే హితవు పలికారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల పట్టణ ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నేతలకు దిమ్మతిరిగేలా తీర్పు ఇవ్వాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మాది మాటలు చెప్పే ప్రభుత్వం కాదు, చేతల్లో చేసి చూపించే ప్రభుత్వం. కందుకూరులో సీనియర్లు అని చెప్పుకునే నేతలు డంపింగ్ యార్డ్ గురించి ఎందుకు పట్టించుకోలేదు? చెత్త రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తుంది అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ సుమారు 8 వేల కోట్లతో మొదలవుతున్న హెచ్ ఏఎం ప్రాజెక్ట్ ద్వారా పట్టణ, స్థానిక సంస్థల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ పెరుగుతున్న పట్టణ జనాభాను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. నియోజకవర్గ టిడిపి పరిశీలకురాలు ఎం.శ్రావణి రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల అభివృద్ధికి వేలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని చెప్పారు. జగన్ ప్రభుత్వంలో అభివృద్ధిని అసలు పట్టించుకోకుండా, ఈ ప్రభుత్వంలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాయపాటి సుభాషిని శ్రీనివాసరావు, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, తదితరులు పాల్గొన్నారు.

రూ.3.85 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించిన
మంత్రులు అచ్చెన్నాయుడు, స్వామి







(షణ్ముఖ వెలుగు, కొండపి, సెప్టెంబర్ 22)

టంగుటూరు మండలం తూర్పు నాయుడుపాలెం గ్రామంలో నూతనంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర వ్యవసాయ, సహకార, పశుసంపర్ధకశాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దనరావు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్సన్ బాబు లతో కలిసి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో రూ. 50 లక్షల అంచనా వ్యయంతో నవీకరించిన చెరువు సుందరీకరణ పనులతో పాటు, రూ. 3.35 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రులు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చడంతో పాటు భూగర్భ జలమట్టాన్ని పెంచేందుకు రూ. 50 లక్షలతో చెరువు సుందరీకరణ పనులు పూర్తి చేశామని, గ్రామంలో రవాణా సౌకర్యాలను సుగమం చేసేందుకు రూ. 3.35 కోట్లతో సీసీ రోడ్లను అందుబాటులోకి తెచ్చామని పేర్కొన్నారు. వ్యవసాయాన్ని పండుగ చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, ఆధునిక యంత్ర పరికరాలను సకాలంలో తలుపు తట్టి అందిస్తున్నామని చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్, ప్రాజెక్టుల పునరుద్ధరణ ద్వారా ప్రతి ఎకరాకూ సాగునీరు అందిస్తామని, పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ రైతులకు అడుగడుగునా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళుగా వేగంగా పరుగులు తీస్తున్నాయని వివరించారు. 'సూపర్ సిక్స్' హామీలలో భాగమైన 'తల్లికి వందనం', 'దీపం 2.0' పథకాల ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, వంటి సంక్షేమ ఫలాలను పారదర్శకంగా, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే అందిస్తున్నామని తెలిపారు. సామాజిక సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్మెంట్, విదేశీ విద్యానిధి బకాయిలను విడుదల చేసి వారి భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నామన్నారు. పింఛన్లను పెంచి అవ్వాతాతలు, దివ్యాంగుల గౌరవాన్ని నిలబెట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు, తాగునీటి ప్రాజెక్టులు, అంతర్గత రహదారుల నిర్మాణం వేగవంతం చేసి ప్రతి గ్రామాన్ని ఒక ఆదర్శ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంచిత కర్మల నుండి కాపాడేది
శ్రీ సాయి సచ్చరిత్ర
శ్రీ గురు మాతాజీ





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 22)

కనిగిరి శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నందు గత 49 రోజులుగా జరిగిన శ్రీ సాయి సచ్చరిత్ర సప్త సప్తహ పారాయణ మహా యజ్ఞం పూర్ణాహుతి యజ్ఞం ఈరోజు జరిగినది. కార్యక్రమాన్ని శ్రీ విశుద్ధానంద భారతి గురు మాతాజీ నిర్వహించారు. ఉభయ దాతలుగా కొండలరావు, వాణి దంపతులు కార్యక్రమాన్ని నిర్వహించి హోమంలో పాల్గొన్నారు. దేవకి సుబ్రహ్మణ్యం దంపతులు, నార్లపాటి సాంబ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సాయి సచ్చరిత్ర పారాయణం చేసిన దంపతులందరూ హోమ ద్రవ్యములు సమర్పించారు. గురు మాతాజీ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం, ఆశీర్వచనం చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు బోయిళ్ళ తిరుపతిరెడ్డి, కుందులు తిరుపతిరెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు కోపరపు సత్యాలు, బాలు ఓబుల్‌రెడ్డి, ముచ్చర్ల ధర్మారావు, విసి రామశాస్త్రి, ఏసి చెంచులు, సింగరాజు మాలకొండ ఈశ్వరరావు పాల్గొన్నారు. శ్రీ సాయి సేవ మహిళా బృందం కార్యక్రమానికి సహకారాన్ని అందించారు.


గ్రామాల్లో పాలం పిలుస్తుంది



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 22)

మండలంలోని తుమ్మలచెరువు, జగన్నాధపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి జోష్నాదేవి పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ఎల్‌నినో కారణంగా వర్షపాతం నమోదు కాలేదు కాబట్టి ఇప్పటివరకు నేల దుక్కులు కూడా చేపట్టలేదని రైతులు తెలిపారు. బోర్లు ఉన్న రైతులు డ్రిప్ పద్ధతి ద్వారా మిర్చి పంట సాగు చేసినట్లు తెలియజేశారు.అల్పపీడనం వలన ఏమైనా తేలికపాటి వర్షాలు కురిస్తే మినుము, బొబ్బర్లు, వరిగ పంటలు వేసుకోవచ్చని వ్యవసాయ అధికారి వివరించారు. పశువులకు పచ్చిమేత కోసం బోర్ల క్రింద ప్రతి రైతు 20 సెంట్లు పశుగ్రాసం పెంచుకోవాలని చెప్పారు. ఎల్నినో కారణంగా కరువు, పశుగ్రాసం కొరత, నీటి ఎద్దడి, నిత్యావసర వస్తువులు ధరలు పెంపు మొదలైన సమస్యలు ఎదురవుతాయని రైతులకు వివరించారు. కావున రైతులు భిన్నంగా ఆలోచన చేయవలసిన అవసరం ఉందని, తక్కువ నీటితో పండించుకునే పంటలు, ఆకుకూరలు, కూరగాయలు సాగు చేయాలని సూచించారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా 20-20-3 మీటర్ల ఇంకుడు గుంటలు తీసుకోవటానికి సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వివిఏఏ మల్లికార్జున, రైతులు పాల్గొన్నారు.

25వ వార్డులో ఇంటింటికి తెలుగుదేశం
ప్రజల్లోకి టీడీపీ శ్రేణులు -యాగంటి మల్లికార్జునరావు





(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 22)

మాచర్ల పట్టణం 25వ వార్డులో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ఇంటింటికి- తెలుగుదేశం" కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, 25వ వార్డు ఇంచార్జి దొడ్డ చందు పాల్గొని వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ శ్రేణుల ముందడుగు అంటూ నాయకులు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవుతూ ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ సాగిన ఈ కార్యక్రమానికి వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో దొడ్డా వెంకటేష్, నందంగారి సురేష్, షైక్ బాధన్ భాయ్, బొజ్జ శ్రీను, చిరుమామిళ్ల శేఖర్, షైక్ బాషా, దొడ్డా కృష్ణ, దొడ్డా నరసింహారావు, కొమ్ము ప్రసాద్, భాగం శ్రీను, షైక్ హుస్సేన్, బుట్టి మారుతి కిరణ్, మందుల గణేష్, ఇప్పల మహేష్, దొడ్డా పోలయ్య, జనసేన నాయకులు లక్ష్మణ్, వినోద్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిర్వాసితుల పెండింగ్
జాబితా విడుదల



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 22)

తహసీల్దార్ కార్యాలయంలో పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పెండింగ్ నిర్వాసితుల జాబితా ప్రచురణ చేసిన తహసిల్దార్ రామకృష్ణ తెలిపారు. సుంకేసుల, కలనూతల, చింతలమూడిపి, గుండంచర్ల ముంపు గ్రామాలకు చెందిన పెండింగ్ నిర్వాసితుల జాబితా విడుదల చేసి ఆ జాబితాను జిల్లా కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయానికి పంపారు. కలెక్టర్ నుంచి వచ్చిన జాబితాలను తహసీల్దార్ కార్యాలయ నోటీసు బోర్డులో మంగళవారం తహసీల్దార్ రామకృష్ణ ప్రచురించారు. సుంకేసుల, కలనూతల, చింతలమూడిపి, గుండంచర్ల ముంపు గ్రామాల నిర్వాసితులు జాబితాను పరిశీలించుకోవాలని ఆయన కోరారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్ నిర్వాసితుల వివరాల పై స్పష్టతకు ఈ నెల 24 తేదీ వరకు అవకాశం ఉందని తెలిపారు.

మార్కాపురం పట్టణానికి రూ.35 కోట్లు

హెచ్ఏఎం పథకం నిధులు మంజూరు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 22)

మార్కాపురం పట్టణానికి రూ.35 కోట్లు హైబ్రిడ్ యన్యూటి మోడల్ పథకం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంగళవారం కుప్పం నుంచి వర్చువల్‌గా విడుదల చేశారు. మార్కాపురం జిల్లా, మార్కాపురం పురపాలక సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషి ఫలితంగా మార్కాపురం పట్టణానికి రూ.35 కోట్ల రూపాయల నిధులు మంజురు అయ్యాయని కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్చువల్ విధానము ద్వారా రాష్ట్ర వ్యాప్తముగా చేపట్టబోవు అబివృద్ధి కార్యక్రమలను ప్రారంబించారు. మార్కాపురం పురపాలక సంఘ అభివృద్ధి శరవేగంగా జరగబోవుచున్నదని, రోడ్లు, డ్రైనేజీలు, పట్టణంలో ప్రధాన రహదారి పై డివైడర్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. ఈ అభివృద్ధికి నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మునుపెన్నడు జరగని విధంగా ఇన్ని కొట్ల రూపాయల నిధులు మంజూరు చేసి పట్టణాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తున్నందుకు పట్టణ ప్రజలు, జిల్లా ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సదరు పనులకు సంబంధించి త్వరగా పనులు ప్రారంభించి ప్రజలకు అందుబాటులో వచ్చు విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారని కమిషనర్ తెలిపారు. పురపాలక సంఘ పరిధి నందు జరిగిన ఈ కార్యక్రమం నందు పట్టణ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారని తెలిపారు.